

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

శనివారం | 24 | జనవరి | 2026 | పేజీలు : 18


### కారోబార్ నుంచి కలెక్టర్ వరకు


# మేడారంలో

- సుమారు 50 వేల మంది ఉద్యోగులు, సిబ్బంది విధులు
- జాతరకు 4 కోట్ల మంది హాజరు కానునట్టు అంచనా
- 5 రోజుల్లో ప్రారంభం కానున్న జాతర
- ఇప్పటికే బారీగా తరలి వస్తున్న భక్తులు



మంగపేట/మేడారం, జనవరి 23, సూర్య : ఆసియా ఖండంలో పేరు పొందిన గిరిజన జాతర మేడారం సమ్మక్క సారలమ్మ జాతర. ఈ నెల 28 నుంచి 31 వరకు జరగనున్న నేపథ్యంలో గ్రామ స్థాయిలో పని చేసే కారోబార్ నుంచి జిల్లా అధికా రులు మరియు కలెక్టర్ సైతం ఈ జాతరలో విధులు నిర్వహించనున్నారు. ఇప్పటికే అధికారులు,

మిగతా 2లో..



ఎన్నికల వ్యయం పై ఆశావహుల ఆందోళన

డబ్బుల సర్దుబాటు పై దృష్టి

# ఎంతవుతదో....

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, జనవరి 23, మేజర్ న్యూస్: అన్నా... రిజర్వేషన్ కలిసొచ్చింది పోటీ చేయ్ మద్ద తుగా ఉంటాం బరిలో నిలవాలని పెద్ద మను షులు సైతం చెబుతున్నప్పటికి ఇప్పుడు ఎన్ని కల ఖర్చును ఆశావహులు ఊహించుకుంటూ బరిలో నిలవాలంటే డైలమాలో పడుతున్నారు. మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేయాలనుకున్న ఆశావ హులు ఖర్చులకు పైసలెట్లా అని మదన పడుతు న్నారు. పోటీ చేద్దాం అనుకున్నా ఖర్చులు భయ పెడుతున్నాయి. మరికొందరు గెలుపే లక్ష్యంగా భారీగా ఖర్చు చేసేందుకు

మిగతా 2లో..

## భక్తుల తాకిడి ఆదాయంలో కోత!

కొత్తకొండ బ్రహ్మోత్సవాల్లో తగ్గిన ఆదాయం

మొత్తం ఆదాయం రూ.85.78 లక్షలు

గతేడాదితో పోలిస్తే రూ.24.57 లక్షల తగ్గుదల

ఆదాయం తగ్గడానికి అధికారుల వైఫల్యమే కారణమా?



6లో

మేడారంలో పడిపోయిన ఎల్ఈడి లైటింగ్ నేమ్ బోర్డు భక్తునికి గాయాలు



2లో..

## జంపన్న వాగులో మునిగిపోతున్న భక్తులను రక్షించిన ఎస్డిఆర్ఎఫ్ సిబ్బంది

ముగ్గురు భక్తులు సురక్షితం

ఎస్ డి ఆర్ ఎఫ్ సేవలను కొనియాడిన భక్తులు

6లో






2లో..

సమన్వయంతో పనిచేసి జాతర

## విజయవంతం చేద్దాం

వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

మంత్రి సీతక్క పర్యటనలో

## తీవ్ర ఉద్రిక్తత

కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతల తోపులాట



6లో

పత్రికలు నేటి సమాజానికి

## రక్షణ కవచాలు

జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బాదం ప్రవీణ్



2లో



ఘనంగా వసంత పంచమి వేడుకలు

# నిబద్ధతతో కూడిన సమాచారం నేటి సమాజానికి అవసరం

### జిల్లా రవాణా శాఖ అధికారి బరగాడి శ్రీనివాస్



ములుగు, సూర్యప్రతినిధి జనవరి 23 (మేజర్ న్యూస్): నిబద్ధతతో కూడిన సమాచారం నేటి సమాజానికి ఎంతో అవసరమని జిల్లా రవాణా శాఖ అధికారి బరగాడి శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం సూర్య క్యాలెండర్ ను జిల్లా రవాణాశాఖ అధికారి బరగాడి శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో వార్తాపత్రికల పాత్ర ఎంతో కీలకమని, నిజాలు నిర్భయంగా రాయడంలో సూర్య పత్రిక చేస్తున్న కృషి ప్రశంసనీయమని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ సిబ్బంది సృజన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంతవుతదో...

మొదటి పేజీ తరువాయి..

ఆశావహులు సైతం సిద్ధమవుతున్నారు. ఎన్నికల నోటిఫికేషన్ కు ముందే డబ్బుల సర్దుబాటు పై దృష్టి సారించారు

### ఎన్నికల వ్యయం పై ఆశావహులు ఆందోళన...

మున్సిపల్ ఎన్నికల్లో పోటీ కి సిద్ధమవుతున్న ఆశావహులు సుమారు 20 లక్షల వరకు ఖర్చు చేసేందుకు సర్వం సిద్ధం చేసుకుంటున్నారనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. కౌన్సిలర్ పదవి కీలకం కావడంతో పక్కా ప్లాన్ సిద్ధం చేసుకుంటున్నారు. అయితే మున్సిపల్ ఎన్నికల రిజర్వేషన్లు ఖరారు కావడంతో పాటు రిజర్వేషన్ కలిసి వచ్చిన వారు ఉత్సాహంగా ఉండగా కలిసి రాని వారు నిరాశకు గురయ్యారు. కౌన్సిలర్ ఎన్నికల్లో వార్డుల్లో ఓటర్లు తక్కువగా ఉన్నా గెలుపోటములను స్వల్ప ఓట్లే నిర్ణయిస్తాయి. కాబట్టే ప్రతి ఓటు విలువైనదే. దీంతో మున్సిపల్ ఎన్నికల్లో కౌన్సిలర్ గా పో టీ చేయాలంటే సుమారు 20 లక్షల వరకు అయ్యే పరిస్థితి నెలకొన్నాయి. జనరల్ పరిధిలో ఇది కాస్త ఎక్కువయ్యే పరిస్థితి ఉందని రాజకీయ పరిశీలకులు పేర్కొంటున్నారు.

## పత్రికలు నేటి సమాజానికి రక్షణ కవచాలు

### జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బాదం ప్రవీణ్

ములుగు, సూర్య ప్రతినిధి జనవరి 23 (మేజర్ న్యూస్): నేటి సమాజంలో పాత్రికేయుల బాధ్యత ఎంతో పెరిగిందని, సమాజానికి రక్షణ కవచంలా పాత్రికేయులు వ్యవహరించాలని జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బాదం ప్రవీణ్ అన్నారు. జిల్లా కేంద్రంలో శుక్రవారం జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు పల్లెపాటి సమ్మిరెడ్డి, అసోసియేషన్ కోశాధికారి ఎలగందుల మోహన్ లతో కలిసి బాదం ప్రవీణ్ సూర్య దినపత్రిక క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్య దినపత్రిక వార్తల సేకరణలో ప్రచురణలో నిబద్ధతతో పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సూర్య దినపత్రిక జిల్లా క్రైమ్ రిపోర్టర్ చుంచు రమేష్, రామప్ప వెంకటాపూర్ సూర్య రిపోర్టర్ మహ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

## మేడారంలో పడిపోయిన

### ఎల్ఈడి లైటింగ్ నేమ్ బోర్డు...భక్తునికి గాయాలు

తాడ్వాయి జనవరి 23మేజర్ న్యూస్ సూర్య : మేడారం మహా జాతరలో స్వల్ప ప్రమాదం జరిగింది .బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం హరిత హోటల్ వై జంక్షన్ లో ఏర్పాటుచేసిన ఎల్ఈడి లైటింగ్ నేమ్ బోర్డు పడిపోయింది .దాని పక్కనే ఉన్న మహబూబాబాద్ జిల్లా మరిపెడ బంగ్లా మండలం రాంపూర్ గ్రామానికి చెందిన ఎడ్ల నరసయ్య అనే భక్తుడు ఎల్ఈడి నేమ్ బోర్డు స్టాండ్ పక్కన నిలబడి ఉన్నాడు.అకస్మాత్తుగా స్టాండ్ కిందపడిపోయింది. అతనికి స్వల్ప గాయాలు అయ్యాయి.బాధితుడిని సమీపంలో ఉన్న భక్తులు గమనించి వెంటనే టిటిడి కళ్యాణ మండపంలోని వైద్య శిబిరానికి తరలించి వైద్య సేవలు అందించారు.

# కారోబార్ నుంచి కలెక్టర్ వరకు మేడారంలో

మొదటి పేజీ తరువాయి..



సిబ్బంది సైతం జాతరలో విధులు నిర్వహిస్తున్నారు. స్థానిక మంత్రి సీతక్క జాతర ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ అధికార యంత్రంగంని సమన్వయం చేస్తున్నారు. ఈ ఏడాది జాతర అభివృద్ధి పనులలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం సుమారు 251కోట్లను మంజూరు చేసిన నేపథ్యంలో అభివృద్ధి పనులు పూర్తి చేస్తున్నట్టు అధికారులు చెబుతున్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బంది తలెత్త కుండా అన్ని ఏర్పాట్లు చేయడమే కాకుండా, ఏదైనా సమస్య వచ్చినప్పుడు పరిస్కారం కై టోల్ ఫ్రీ నెంబర్లు సైతం రిలీజ్ చేశారు. మేడారంకి సంబంధించిన పూర్తి సమాచారం కొరకు ప్రత్యేకంగా ఒక యాప్ ను ఏర్పాటు చేశారు. వాహనాల పార్కింగ్ ప్లేస్, మంచి నీటి సౌకర్యం, మూత్ర శాలలు, మహిళలు దుస్తులు మార్చుకునే గధులతో పాటు పలు ఏర్పాట్లను అధికారం యంత్రంగం ఏర్పాటు చేశారు.

### -సుమారు 50 వేల మంది ఉద్యోగులు, సిబ్బంది విధులు

మేడారం జాతరలో అన్ని శాఖలకు సంబంధించిన ఉద్యోగులు, సిబ్బంది విధులు నిర్వహించనున్నారు. పోలీస్ శాఖ, రెవిన్యూ, పంచాయతీ రాజ్, ఫారెస్ట్ డిపార్ట్ మెంట్, ఎండోమెతో పాటు తదితర శాఖలు ఈ జాతరలో కీలక పాత్ర పోషించనున్నాయి. గత జాతర కంటే ఈ ఏడాది జాతరలో మెరుగైన సేవలు అందించే దిశలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నట్టు తెలుస్తుంది.

### -4 కోట్ల మంది భక్తులు రానునట్టు అంచనా

మేడారం సమ్మక్క సారలమ్మ మహా జాతరకు ఈ ఏడాది 4 కోట్ల మంది కంటే పై చిలుకు భక్తులు హాజరు కానునట్టు అధికార యంత్రంగం అంచనా వేసినట్టు తెలుస్తోంది. దేశం నలుమూలల నుంచి తల్లులను దర్శించుకునేందుకు రానున్నారు. భక్తుల సౌకర్యం కొరకు 28 ప్రత్యేక రైళ్లు, 4000 బస్సులు మరియు హన్మకొండ నుంచి మేడారంకి హెలికాప్టర్ నడపనున్నారు. కేవలం తెలంగాణ నుంచే కాకుండా ఛత్తీస్గఢ్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, ఒడిశా, మధ్యప్రదేశ్, కర్ణాటక వంటి సుమారు 10 రాష్ట్రాల నుండి అక్షరాలా నాలుగు కోట్ల మందికి పైగా భక్తులు మేడారం గడ్డపై అడుగు పెట్టనున్నారు.





# సమన్వయంతో పనిచేసి జాతర విజయవంతం చేద్దాం

### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

హనుమకొండ, జనవరి 23, మేజర్ న్యూస్ సూర్య: సమన్వయంతో పనిచేసి జాతరను విజయవంతం చేద్దామని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. శుక్రవారం మేడారం సమ్మక్క సారలమ్మ జాతరను పురస్కరించుకొని వరంగల్ పోలీస్ కమిషనర్ ఆధ్వర్యంలో పోలీస్, ఆర్టీసీ అధికారులతో సమన్వయ సమావేశాన్ని వరంగల్ కమిషనరేట్ కార్యాల యంలో ఏర్పాటు చేశారు. సమావేశంలో ముందుగా గత జాతర సందర్భం గా ట్రాఫిక్ సమస్యలు తలెత్తిన ప్రాంతాలు, కారణాలతో పాటు, పోలీస్, ఆర్టీసీ సంయుక్తం తీసుకోవాల్సిన చర్యలపై అధికారులు చర్చించుకున్నారు. ఈ సందర్భంగా మేడారం జాతర ఆర్టీసీ శాఖ చేసిన ఏర్పాట్లపై ఆర్టీసీ రీజినల్ మేనేజర్ విజయ భాను పోలీస్ కమిషనర్ కు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ఎప్పటి కప్పుడు మేడారం తరలి వస్తున్న భక్తుల రద్దీని గమనిస్తూ ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ముందస్తూ చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. మేడారంకు వెళ్లే మార్గంలో బస్ నిలిపి వేసి ప్రయాణికులకు టికెట్లు జారీ చేయద్దని, గతంలో సమస్యలు సృష్టించిన డ్రైవర్ల విధుల్లోకి తీసుకోవద్దన్నారు. డ్రైవర్లకు తప్పనిసరిగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టాలని, ఒక వేళ బస్ బ్రేక్ డౌన్ అయితే రోడ్డుపై నిలిచిన పోయిన బస్ ను తక్షణమే మరమ్మత్తు చేసే విధంగా టెక్నీషియన్లను అందుబాటులో ఉండే విధంగా క్యాంప్ లను ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. బస్సులను రోడ్ల ఇరువైపులా నిలిపివేయవద్దని, బస్టాండ్ నుండి బయలుదేరే బస్సులు ఎక్కడ అగకుండా మేడారం బస్టాండ్ లో మాత్రమే బస్ ఆగుతుందని అన్నారు. భక్తులు కాలకృత్యాలు తీర్చుకొని, తినుబండారాలు తమ వెంట తెచ్చుకో



వాలని బస్టాండ్ లో అధికారులు విస్తృతం ప్రచారం చేయాలని సీపీ ఆర్టీసీ అధికారులకు తెలిపారు. హన్మకొండ బాల సముద్రం నుండి జాతరకు వెళ్లే బస్సులకు ట్రాఫిక్ సమస్యలు రాకుండా ముందస్తూ చర్యలు తీసుకోవాలని, అదే విధంగా నగరంలో ఏదైనా ట్రాఫిక్ అంతరాయం కలిగితే జాతరకు వెళ్లే బస్సులను ప్రత్యామ్నాయ మార్గాల నుండి తరలించేందుకు తగు ఏర్పాట్లు చేసుకోవసింది గా పోలీస్ కమిషనర్ ట్రాఫిక్ అధికారులకు సూచించారు. సమావేశం లో డీసీపీలు అంకిత్ కుమార్, దార కవిత, ఆర్టీసీ , ట్రాఫిక్ అడిషనల్ డీసీపీ ప్రభాకర్ రావు, ఏసీపీలు సత్యనారాయణ, జితేందర్ రెడ్డి, జానీ నరసింహులు, ఆర్టీసీ డిప్యూటీ ఆర్. యం లు భాను కిరణ్, మహేష్, డిపో మేనేజర్లు రవి చందర్, అర్పిత,ధర్మాసింగ్, ట్రాఫిక్ ఇన్స్ స్పెక్టర్లు సీతా రెడ్డి, వెంకన్న, సుజాత , పోలీస్, ఆర్టీసీ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# పర్సంటేజిల కోసమే పనులు ఆపారు



నిధులు ఉన్న పనులు జరగడం లేదు

నిర్లక్ష్యం వహిస్తే వరద ముంపుతో కంపెనీలు మూతపడే అవకాశం

వెంటనే కేయంటిపి వరద కాలువ పనులు పూర్తి చేయాలి

కాంగ్రెస్ నిర్లక్ష్య ధోరణితో కొత్త కంపెనీలు రావడం లేదు

పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

గీసుగొండ జనవరి 23 మేజర్ న్యూస్ (సూర్య): పర్సంటేజీల కోసమే కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్కులో పనులు నిలిపివేశారని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆరోపించారు.కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్ వద్ద నిలిచిపోయిన వరద కాలువ పనులను శుక్రవారం ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టెక్స్ టైల్ పార్క్ ఆవరణలో అత్యంత కీలకమైన పనులను కాంగ్రెస్ ప్రభుత్వం అర్ధాంతరంగా నిలిపివేయడం దురదృష్టకరమని అన్నారు.పర్సంటేజ్ ల కోసమే వరద కాలువ పనులు ఆపేసారని స్థానిక ఎమ్మెల్యే రేవూరిపై చల్లా ధర్మారెడ్డి ఆరోపించారు.ఈ పనులకు పరిశ్రమల శాఖ ద్వారా జీఓ నెం.167 ప్రకారం రూ.160.92 కోట్ల నిధులు మంజూరైన ఆమోదం ఇచ్చి టెండర్లు ఆహ్వానించి పనులు కూడా ప్రారంభించారని అన్నారు.వర్షాకాలంలో వరద ముంపును నివారించేందుకు అత్యంత అవసరమైన ఈ ప్రాజెక్టు గత రెండు వర్షాకాలాల్లో టెక్స్ టైల్ పార్క్ పూర్తిగా మునిగిపోవడంతో కంపెనీ యాజమాన్యం ఆందోళన వ్యక్తం చేసినట్లు పేర్కొన్నారు. భవిష్యత్తులో భారీ వర్షాలు కురిస్తే పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారే అవకాశం ఉందని,ఇప్పటికే పరిశ్రమల సిబ్బంది వరదల భయంతో ఆందోళన చెందుతున్నారని,కొత్తగా పరిశ్రమలు రావాలంటే భయపడుతున్నాయని పేర్కొన్నారు.ఇలాంటి సమయంలో టీజీఐఐసి ద్వారా పనులను నిలిపివేయడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి, అసమర్థతకు అద్దం పడుతోందని మండిపడ్డారు. ఇప్పటివరకు హెడ్ ఆఫ్ అకౌంట్ వివరాలు అందించకపోవడం వల్లనే పనులు ఆగిపోయాయని చెప్పడం కాంగ్రెస్ ప్రభుత్వ చేతకానితనానికి నిదర్శనమని విమర్శించారు.గత ఏడాది గొప్పలకు వెళ్లి,టెండర్ పేరుతో ప్రాజెక్టులకు శంకుస్థాపనలు చేసి, ఇప్పుడు ఫండ్స్ లేవని పనులు ఆపేసే ప్రభుత్వాన్ని ప్రజలు చూస్తున్నారని అన్నారు.టెక్స్ టైల్ పార్కో జరిగిన ఈ ఘటన కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ పాలనకు ప్రత్యక్ష ఉదాహరణ అన్నారు. పరిశ్రమల భద్రత, వేలాది కార్మికుల ఉపాధి,ప్రాంత అభివృద్ధిని తాకట్టు పెట్టే విధంగా వ్యవహరించడం సరికాదన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇకనైనా కళ్లుతెరచి, వెంటనే నిధులు విడుదల చేసి,వరద కాలువల బలోపేత పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని,లేదంటే పరిశ్రమల భవిష్యత్తును ప్రమాదంలోకి నెట్టిన బాధ్యత ప్రభుత్వానిదే అవుతుందని చల్లా ధర్మారెడ్డి హెచ్చరించారు.

## యంగ్ వన్ కంపెనీని సందర్శించిన చల్లా ధర్మారెడ్డి..

కాకతీయ మెగా వస్త్ర పరిశ్రమలో ఉన్న యంగ్ వన్ కంపెనీని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి శుక్రవారం సందర్శించారు.ఈ సందర్భంగా కంపెనీ యాజమాన్యంతో కలిసి పరిశ్రమలో కొనసాగుతున్న ఉత్పత్తి ప్రక్రియలు, కార్మికులకు కల్పిస్తున్న సదుపాయాలు, ఉపాధి అవకాశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.పార్కు ఏర్పాటుకోసం భూములు ఇచ్చిన కుటుంబాలకు, స్థానికులకు ఉపాధి అవకాశాలలో మొదటి ప్రాధాన్యత కల్పించాలని యాజమాన్యాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో గీసుగొండ, సంగెం మండలాల మాజీ జడ్పీటీసీలు పోలీస్ ధర్మారావు,గూడ సుదర్శన్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు చల్లా వేణుగోపాల్ రెడ్డి,పూంద్రు జైపాల్ రెడ్డి, బోడకుంట్ల ప్రకాష్,ముంత రాజయ్య, సుంకరి శివ,గుర్రం రఘు,పులి సారంగపాణి,యూత్ నాయకులు సిరిసే శ్రీకాంత్,గోనె నాగరాజు,అజార్,గాలి అన్వేష్ తదితరులు పాల్గొన్నారు



# పక్షపాతం లేని సమాచారాన్ని పత్రికలు అందజేయాలి

**బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు సానికొమ్ము రమేష్**



ములుగు, సూర్యప్రతినిధి జనవరి 23 (మేజర్ న్యూస్) : పక్షపాతం లేని సమాచారాన్ని సమగ్ర విషయాలను అందించడంలో పత్రికలు కీలకపాత్ర పోషిస్తాయని బిఆర్ ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు సానికొమ్ము రమేష్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలో శుక్రవారం సూర్య క్యాలెండర్ ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాలు నిర్భయంగా రాయడంలో సూర్య దినపత్రిక అద్భుతమైన ప్రతిభను చూపుతుందని కొనియాడారు. పత్రికలు స్వేచ్ఛగా సమాజంలో జరుగుతున్న అవినీతిని ప్రశ్నించడంలో ముందుండాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సూర్య ములుగు జిల్లా క్రైమ్ రిపోర్టర్ చుంచు రమేష్, రామప్ప వెంకటాపూర్ రిపోర్టర్ మహమ్మద్ రఫీ, పలువురు బిఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు.

# శ్రీ సరస్వతీ శిశు మందిర్‌లో సామూహిక అక్షరాభ్యాసం



పరకాల జనవరి 23, మేజర్ న్యూస్ సూర్య: వసంత పంచమిని పురస్కరించుకుని పరకాల పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శుక్రవారం సామూహిక అక్షరాభ్యాస మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మాఘమాసం శుద్ధ పంచమి, సరస్వతీ మాతా జన్మదినం సందర్భంగా చిన్నారులతో అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ఆధ్యాత్మిక వాతావరణంలో జరిపారు.ఈ కార్యక్రమానికి పాఠశాల సమితి అధ్యక్షులు డాక్టర్ నాగబండి విద్యాసాగర్, ఉపాధ్యక్షులు సాధు సర్వేశం, కోశాధికారి, కార్యదర్శి చందుపట్ల చంద్రమోహన్, పాఠశాల కోశాధికారి యర్రం రామన్న, ప్రధానాచార్యులు పి. చంద్రశేఖర్ హాజరయ్యారు. అలాగే మాతాజీలు, ఆచార్యులు, పూర్వ విద్యార్థులు పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. సరస్వతీ మాత ఆశీస్సులతో విద్యాభ్యాసానికి తొలి అడుగు వేయడం ఎంతో శుభప్రదమని వారు తెలిపారు. కార్యక్రమం భక్తిశ్రద్ధలతో, ఉత్సాహభరితంగా సాగింది.



# జంపన్న వాగులో మునిగిపోతున్న భక్తులను రక్షించిన ఎస్‌డిఆర్ఎఫ్ సిబ్బంది

### ముగ్గురు భక్తులు సురక్షితం

### ఎస్‌డిఆర్ఎఫ్ సేవలను కొనియాడిన భక్తులు



మేడారం, జనవరి 23 (మేజర్ న్యూస్ సూర్య) : ఆశయ ఖండంలోని అతిపెద్ద గిరిజన జాతరైన మేడారం జాతర సందర్భంగా జంపన్న వాగు వద్ద పుణ్యస్నానాలు ఆచరిస్తుండగా జరిగిన ప్రమాదంలో మునిగిపోతున్న ముగ్గురిని ఎస్ డి ఆర్ ఎఫ్ ( రాష్ట్ర విపత్తు స్పందన దళం) 5వ బెటాలియన్, తెలంగాణ ప్రత్యేక పోలీస్ పోలీస్ సిబ్బంది శుక్రవారం సాహసోపేతంగా రక్షించారు. వివరాల్లోకి వెళితే జంపన్న వాగులో పుణ్యస్నానాలను ఆచరించడానికి వచ్చిన భూపాలపల్లి వాసులు మేకల జంపయ్య (36), మేకల సరిత( 14) మేకల శిరీష (13) ముగ్గురు పుణ్య స్థానాల కోసం జంపన్న వాగులో దిగారు. అకస్మాత్తుగా వీరు నీటిలో మునిగిపోవడంతో అక్కడ విధుల్లో ఉన్న ఎస్ డి ఆర్ ఎఫ్ సిబ్బంది కానిస్టేబుల్ లు రాందాస్, ప్రవీణ్, రాజశేఖర్, రవి, రాజు, హరీష్ తక్షణమే స్పందించి సహాయక చర్యలు చేపట్టారు. తమ ప్రాణాలను పణంగా పెట్టి నీటిలోకి దిగి, మునిగిపోతున్న వారిని సురక్షితంగా బయటకు తీసుకువచ్చారు. రక్షించబడిన వారి కుటుంబ సభ్యులు ఎస్ డి ఆర్ ఎఫ్ రక్షక బృందానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ, తమ కుటుంబ సభ్యుల ప్రాణాలను కాపాడినందుకు ధన్యవాదాలు తెలిపారు. మేడారం జాతర వంటి మహా ఆధ్యాత్మిక కార్యక్రమంలో ప్రజల ప్రాణ భద్రత కోసం ఎస్ డి ఆర్ ఎఫ్ ఎల్లప్పుడూ అప్రమత్తంగా విధులు నిర్వహిస్తుందని, ఎలాంటి అత్యవసర పరిస్థితు ల్లోనైనా ప్రజలకు సహాయం అందించేందు కు సిద్ధంగా ఉంటుందని 5వ బెటాలియన్ క మాండెంట్ కె.సుబ్రహ్మణ్యం పేరుకొన్నారు. అలాగే తన ప్రాణాలు సైతం తెగించి భక్తుల ను కాపాడినటు వంటి సిబ్బందికి కమాండెంట్ అభినందనలు తెలియజేశారు. ఎస్ డి ఆర్ ఎఫ్ 5వ బెటాలియన్ సిబ్బంది సేవలను భక్తులు కొనియాడారు.



# మేడారం జాతరకు అధికారులు సిద్దంగా ఉండాలి



**26న విధులు నిర్వహించే అధికారులు రిపోర్ట్ చేయాలి**

**ముగిసిన సెక్టోరల్ అధికారుల రెండవ లెవల్ శిక్షణ కార్యక్రమం**

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**





ములుగు, సూర్యప్రతినిధి జనవరి 23 (మేజర్ న్యూస్): మేడారం మహా జాతరకు వచ్చే సామాన్య భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిబద్ధత, అంకితభావంతో పనిచేసి, మేడారం జాతరను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. శుక్రవారం ములుగు జిల్లా కేంద్రంలోని డి.ఎల్.ఆర్. గార్డెన్ లో మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ మహా జాతర 2026 విధులకు కేటాయించబడిన సెక్టోరల్ అధికారులు, సిబ్బందికి రెండవ విడత శిక్షణా కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జాతరలో విధులు నిర్వహించే అధికారులకు శిక్షణా నేటితో ముగిసింది అని అధికారులు జాతర విధులలో పాల్గొనడానికి సిద్దంగా ఉండాలి అని అన్నారు. జాతర విజయ వంతానికి  అధికారులు కృషి చేయాలని భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా చూడాలని తెలిపారు. జంపన్నవాగు వద్ద విధులు నిర్వర్తించే సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ఏ మాత్రం విధులలో ఏమరుపాటుగా వ్యవహరించరాదని సూచించారు. జాతర పరిసరాల్లో భక్తులకు అర్థమయ్యేలా ఆర్బి శాఖవారు సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. జనసమూహం లో పారిశుద్ధ్య నిర్వహణ నిరంతరం 24 గంటలు చేయాలన్నారు. దుర్వాసన రాకుండా ఎప్పటికప్పుడు గల్ఫర్ తో శుభ్రం చేస్తుండాలన్నారు. జాతర చుట్టూ 5 కి.మీ. పరిధిలో అన్ని ఏర్పాట్లు చేయాలని, పారిశుద్ధ్యాన్ని పకడ్బందీగా చేపట్టాలని అన్నారు. పారిశుద్ధ్య సిబ్బందికి యూనిఫాం, గ్లౌజ్ లు, మాస్కులు ఇవ్వాలన్నారు. అన్ని పనులు సకాలంలో పూర్తి చేయాలన్నారు. ఆరోగ్య పరంగా మందులు అందుబాటులో పెట్టుకొని సర్వ సన్నద్ధంగా ఉండాలని వైద్య సిబ్బందికి  సూచించారు. ఆలయ అలంకరణ, లైటింగ్, పరిసరాలు గిరిజన సంస్కృతి, సాంప్రదాయాల ప్రకారం జాతర నిర్వహించాలని అన్నారు. ఇంజనీరింగ్, పారిశుద్ధ్య సిబ్బంది సమర్ధవంతంగా పనిచేయాలన్నారు. శాఖలవారు సెక్టార్లను అంతర్గతంగా విభజించి, సిబ్బందికి షిప్టులవారీగా విధులు అప్పజెప్పాలన్నారు. ప్లాస్టిక్ నిషేధాన్ని అమలుచేయాలని అన్నారు. జాతరలో పేపర్, క్లాత్, జూట్ సంచులను వాడాలన్నారు. గద్దెల వద్ద విధులు నిర్వర్తించే వారు సహనం కోల్పోకుండా భక్తులకు సేవాలందించాలన్నారు. జాతర నిర్వహణ ప్రతిసారి ఒక ఛాలెంజ్ గా తీసుకోవాలని,  గతం కంటే మెరుగైన సేవలు అందించాలని, సెక్టార్ అధికారులది జాతర నిర్వహణలో కీలకమైన పాత్ర అని, నిరంతరం అప్రమత్తంగా ఉండాలని అన్నారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలన్నారు. ప్రతి సెక్టార్ లో త్రాగునీరు, టాయిలెట్లు తదితర కనీస సౌకర్యాలు వుండేలా, సక్రమంగా పనిచేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అధికారులు, సిబ్బంది తమ తమ విధుల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. అనంతరం అధికారులకు జాతర విధులకు సంబంధించి ప్రత్యేక గుర్తింపు కారడ్స్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సి హెచ్ మహేందర్ జి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, నోడల్ అధికారులు, జిల్లా అధికారులు, ఇతర  సెక్టోరల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## స్పెషల్ ఆఫీసర్, కేర్ టేకర్ గా పనిచేయడం

# గొప్ప సేవ చేయడమే



**వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**కెజిబివి వార్డెన్ల సాధికారతకు  శిక్షణా**

**ముగింపు సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన  కలెక్టర్**

వరంగల్, జనవరి 23, మేజర్ న్యూస్ సూర్య: వరంగల్, హనుమకొండ, జనగాం జిల్లాలకు చెందిన కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాల వార్డెన్ల సాధికారత లక్ష్యంగా జనవరి 19 నుండి 23,  వరకు హనుమకొండ జిల్లా నక్కలగుట్టలోని హోటల్ హరిత కాకతీయలో ఐదు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. శుక్రవారం శిక్షణా  ముగింపు సమావేశానికి వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్య శారద ముఖ్య అతిథిగా హాజరై, శిక్షణ పొందిన వార్డెన్లతో పరస్పరంగా మాట్లాడి వారి అనుభవాలు, అభిప్రాయా లను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, స్పెషల్ ఆఫీసర్, కేర్టేకర్గా పని చేయడం కేవలం ఉద్యోగం మాత్రమే కాదు, అది ఒక గొప్ప సేవఅని,  బాలికల భవిష్యత్తును తీర్చిదిద్దే కీలక బాధ్యతను నిర్వర్తిస్తున్నారని వార్డెన్లను అభినందించారు. నేటి తరం పిల్లలు భావోద్వేగంగా సున్నితంగా ఉంటారని, వారితో వ్యవహరించేటప్పుడు అధిక సహనం, సానుభూతి అవసరమని కలెక్టర్ సూచించారు. బాలికలు సరైన ఆహారం తీసుకోకపోతే భవిష్యత్తులో ఆరోగ్య సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉందని పేర్కొంటూ, వారి ఆరోగ్యం, పోషణ, భద్రత మరియు సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించాలని స్పెషల్ ఆఫీసర్లు, కేర్టేకర్లకు సూచించారు. బాలికలను సొంత పిల్లల మాదిరిగా చూసుకుంటూ వారి భౌతిక, మానసిక, భావోద్వేగ అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలని తెలిపారు. ప్రతి ప్రాణం విలువైనది. బాలికలను కంటికి రెప్పలా కాపాడటం మీ ప్రధాన బాధ్యత అని జిల్లా కలెక్టర్  పేర్కొన్నారు.శిక్షణా కార్యక్రమం ద్వారా వార్డెన్లకు అందించిన అవగాహన, నైపుణ్యాలు వారి సేవలను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు ఎంతో ఉపయోగపడతాయని కలెక్టర్ అభిప్రాయపడ్డారు.  కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి రంగయ్య నాయుడు, జిసిడిఓ లు కె. ఫ్లోరెన్స్,  సునీత, వరంగల్ జిల్లా క్వాలిటీ కోఆర్డినేటర్ సుజన తేజ, మాస్టర్ ట్రైనర్  కరీంనగర్ కృపారాణి, జ్యోతి, సరస్వతి, కృష్ణవేణి పాల్గొన్నారు.



## వనిత టీ స్టాల్ ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

జనగామ జిల్లా సూర్యప్రతినిధి, జనవరి 23, మేజర్ న్యూస్ సూర్య: మెప్మా, డి ఆర్ డి ఏ ఆధ్వర్యంలో బతుకమ్మ కుంటలో ఏర్పాటు చేసిన వనితా  టీ, స్నాక్స్ స్టాల్ లను అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్  బాషా షేక్ శుక్రవారం ప్రారంభించారు ఈ సందర్బంగా  కలెక్టర్ మాట్లాడుతూ పార్క్ కు వచ్చే ప్రజలకు, చిన్నారులకు రుచికరమైన టీ ని, పౌష్టికాహారపు చిరు తిళ్లను విక్రయించాలని సూచించారు  రుచికరంతో పాటు టీ స్టాల్స్ ఎప్పుడు పరిశుభ్రం గా ఉండాలని సూచించారు. కార్యక్రమం లో మున్సిపల్ కమిషనర్, స్వయం సహాయక సభ్యులు పాల్గొన్నారు.



# జర్నలిస్టుల డైరీని ఆవిష్కరించిన కలెక్టర్



## పాల్గొన్న యూనియన్ రాష్ట్ర, జిల్లా నాయకులు


హనుమకొండ , జనవరి 23, మేజర్ న్యూస్ సూర్య: టీయూడబ్ల్యూజే (ఐజేయూ) హనుమకొండ జిల్లా యూనిట్ ఆధ్వర్యంలో జర్నలిస్టుల 2026 డైరీని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆవిష్కరించారు. శుక్రవారం హనుమకొండ సుబేదారిలోని కలెక్టర్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారదిగా ఉన్న జర్నలిస్టుల పాత్ర గొప్పదని అన్నారు. జర్నలిస్టుల డైరీని తన చేతుల మీదుగా డైరీఆవిష్కరణ చేయడం సంతోషంగా ఉందన్నారు. మెరుగైన సమాజం కోసం ప్రతిఒక్కరు భాద్యతగా ఉండాలని అందులో తానుకూడా ముందు వరుసలో ఉంటానని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా జర్నలిస్టు యూనియన్ నాయకులు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో టీయూడబ్ల్యూజే (ఐజేయూ) ముందుం టుందని అన్నారు. కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర హౌసింగ్, వెల్ఫేర్ కన్వీనర్ వల్లాల వెంకటరమణ, యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గడ్డం రాజిరెడ్డి, తోట సుధాకర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి. వేణుమాధవ్, కంకనాల సంతోష్, ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షుడు గడ్డం కేశవ మూర్తి, జిల్లా కోశాధికారి బచ్చు పురుషోత్తం,జిల్లా ఉపాధ్యక్షులు ఉట్కూరి సాయిరాం, డాక్టర్ పాడిశెట్టి విష్ణు వర్దన్, ఎంఏ. నయీం, జిల్లా కార్యవర్గ సభ్యులు పులికంటి రాజేందర్, అల్లె రామారావు, ఎంఎ. వాజీద్, తాళ్ల రవి, ఎండి. ఖాదర్ పాషా, నాయకులు నాగరాజు పాల్గొన్నారు.

# ఉర్సు చెరువు సుందరికరణ పనులను ప్రారంభించండి

## నగర మేయర్ గుండు సుధారాణి

## కమిషనర్ తో కలిసి ఉర్సు బండ్ పరిశీలన

వరంగల్ టౌన్, జనవరి 23 ,మేజర్ న్యూస్ సూర్య: ఉర్సు చెరువు సుందరికరణ పనులను వెంటనే ప్రారంభించాలని నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. శుక్రవారం వరంగల్ పరిధి లోని ఉర్సు చెరువు ప్రాంతం లో కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి క్షేత్ర స్థాయి లో పరిశీలించి చేయాల్సిన ఏర్పాట్ల పై అధికారులకు తగు సూచనలు






చేశారు. ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ ఉర్సు చెరువు సుందరికరణ అభివృద్ధి చేయడానికి రూ.2 కోట్లు మంజూరు అయినందున అట్టి నిధులతో సుందరీకరించడం జరుగుతుందని తెలిపారు. ఇందుకోసం టెండర్ ప్రక్రియ పూర్తి అయినందున అందుకు అనుగుణం గా డిజైన్ రూపొందించి, ఈ ప్రాంతం లో రేయిలింగ్, గ్రీనరీ ఏర్పాటుతో పాటు సమగ్ర సుందరికరణ చేయాలని మేయర్ అధికారులకు సూచించారు. కార్యక్రమం లో సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి, ఈ ఈ సంతోష్ బాబు, సానిటరీ సూపర్ వైజర్ గోల్కొండ శ్రీను, ఏ ఈ సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వసంత పంచమి వేడుకలు

వరంగల్ జనవరి 23 మేజర్ న్యూస్ (సూర్య)చదువుల తల్లి సరస్వతీ దేవి జన్మదినం సందర్భంగా వసంత పంచమిని పురస్కరించుకొని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల శంభునిపేటలో పిల్లలకు అక్షరాభ్యాస కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు తాళ్లపల్లి ప్రకాష్ గౌడ్,ఉపాధ్యాయులు పిల్లలకు విద్య యొక్క ప్రాధాన్య తను వివరించారు. స్థానిక చార్టర్డ్ అకౌంటెంట్స్ (సిఏ) బి.రాకేష్, గ్రీష్మవాణి దంపతులు విద్యార్థులకు పెన్నులు పెన్సిల్లు ఇతరత్రా బోధనోపకరణాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నవీన్, రఘు,సిద్దేశ్వర్,శంకర్రావు,వెంకటేశ్వర్లు, పవిత్ర, మమత, ప్రియాంక,సరిత, ఛాత్రోపాధ్యాయులు పాల్గొన్నారు.





## కోచింగ్ 'మిషన్ ఎక్స్లెలెన్స్' కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



హనుమకొండ, జనవరి 23, మేజర్ న్యూస్ సూర్య: జిల్లాలోని విద్యార్థులు జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించేలా ప్రత్యేకంగా రూపొందించిన జేఈఈ, ఐఐటి, నీట్ కోచింగ్ – మిషన్ ఎక్స్లెలెన్స్ కార్యక్రమాన్ని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ మడికొండలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల,కళాశాల (బాలికలు)లో శుక్రవారం ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవతో చేపట్టిన కార్యక్రమంలో జిల్లాలోని అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ గురుకుల జూనియర్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులలో ప్రతిభ కనబరిచిన టాపర్లను ఎంపిక చేశారు, మొత్తం 80 మంది విద్యార్థులకు ఎంపీసీ, బైపీసీ గ్రూపులలో ప్రత్యేక శిక్షణ అందించనున్నారు. శిక్షణ శిబిరాన్ని కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గురుకులాల్లో చదువుతున్న విద్యార్థులు ప్రతిభలో ఏ మాత్రం తక్కువ కాదని, సరైన మార్గదర్శకత్వం, నాణ్యమైన కోచింగ్ లభిస్తే జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లో ఉన్నత ర్యాంకులు సాధించగలరని తెలిపారు. ఈ లక్ష్యంతోనే మిషన్ ఎక్స్లెలెన్స్ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు పేర్కొన్నారు. 70 రోజుల పాటు నిర్వహించనున్న ఈ శిక్షణ శిబిరంలో అనుభవజ్ఞులైన ప్రొఫెసర్లు, జిల్లాలోని సీనియర్ కళాశాల అధ్యాపకుల ద్వారా అకడమిక్ శిక్షణ, మోడల్ పరీక్షలు, డౌట్ క్లియరింగ్ సెషన్లు నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. కార్యక్రమం డిస్ట్రిక్ట్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ అజ్మీరా గోపాల్ ఆధ్వర్యంలో జిల్లా సమన్వయ అధికారి , మడికొండ కళాశాల ప్రిన్సిపాల్ ఉమామహేశ్వరి అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ,కళాశాల బాలురు వర్ధన్నపేట ప్రిన్సిపాల్ కుమారస్వామి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ కే మిల్క్ సెంటర్, ప్రారంభోత్సవం

## ప్రారంభించిన దాట్ల సర్పంచ్ కొమ్మినేని మంజుల రవీందర్



తొర్రూరు జనవరి23 మేజర్ న్యూస్ (సూర్య) : తొర్రూరు పట్టణ కేంద్రంలో వరంగల్ హైవే పూర్ణ ఎలక్ట్రానిక్స్ కు ఎదురుగా అపోలో టైర్స్ పక్కన,ఆర్ కే మిల్క్ సెంటర్ రెండవ కేంద్రా ను దాట్ల గ్రామానికి చెందిన భాష్పాంగు కృష్ణ, రామలక్ష్మి ప్యాకెట్ పాలు కాకుండా స్వచ్ఛమైన గేద పాలను తొర్రూరు పట్టణ ప్రజలకు అందించడం, కొరకు మిల్క్ సెంటర్ ఏర్పాటు చేశారు ఈ ప్రారంభ కార్యక్రమానికి దాట్ల గ్రామ సర్పంచ్ కొమ్మినేని మంజుల రవీందర్ మరియు ఉపసర్పంచ్ మిడతపల్లి మధుకర్ ప్రారభొంచారు ఈ కార్యక్రమంలో మాజీ పి ఏ సి ఎస్ డైరెక్టర్ పేరాల కాంతారావు,పాడిశెట్టి భాస్కర్ గారు మాజీ ఉపసర్పంచ్ సంపేట రాము గారు , చిత్తలూరి వెంకటేశ్వర్లు,గులగట్టు పురుషోత్త పాడిశెట్టి ఉమా మహేశ్ మరియు గనగాని రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థులను ఆదర్శంగా తీసుకొని

# ఉన్నత స్థాయి చేరాలి




చిట్యాల, జనవరి 23 మేజర్ న్యూస్: పూర్వ విద్యార్థులను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు ప్రతిభతో చదువుకొని ఉత్తీర్ణత సాధించి భవిష్యత్తులో ఉన్నత స్థానంలో ఉండాలని కళాశాల ప్రిన్సిపల్ శ్రీదేవి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కళాశాలలో చదివి ప్రభుత్వ ఉద్యోగం సాధించిన పూర్వ విద్యార్థులను అతిథులుగా పిలిచి సన్మానించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ బి శ్రీదేవి మాట్లాడుతూ వచ్చే నెలలో ప్రారంభం కానున్న వార్షిక పరీక్షలకు విద్యార్థులను పేరెంట్స్ సన్నద్ధం చేయుటకు తల్లిదండ్రులు కృషి చేయాలని అన్నారు. బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ కల్పించిన వసతులకు నిధులు మంజూరు చేసిన కమీషనర్ కృష్ణ ఆదిత్య కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల లెక్చరర్స్ బాలకృష్ణ, సురేష్, యుగేందర్, తిరుమల్ రావు కర్జాజి, రమేష్, శ్రీనివాస్, ఉమాదేవి, ఉమ, నాన్ టీచింగ్ స్టాఫ్ రాజు, పూర్వ విద్యార్థులు డాక్టర్ ఇజ్జిగిరి సురేష్, జన్నపురెడ్డి మౌనిక, బండారి సంధ్య, తుమ్మ మౌనిక, ఆరెపల్లి శరత్ బాబు, పాల్గొన్నారు.



## చేనేత రుణమాఫీ తో నేతన్నలకు ఊరట

### ఏడి,ఎమ్మెల్యే లకు కృతజ్ఞతలు

### తెలియజేసిన మాజీ ఎంపీపీ చంద్ర ప్రకాష్



శాయంపేట, జనవరి 23, మేజర్ న్యూస్ సూర్య : చేనేత రుణమాఫీలో భాగంగా మండల కేంద్రంలోని చేనేత కార్మికులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూ,, 9,00,000 లను చెక్ రూపంలో అందజేయడంతో మండల కేంద్రంలోని చేనేత సహకార సంఘంలో పనిచేస్తున్న చేనేత కార్మికులకు ఊరట లభించింది. ఇందుకుగాను చేనేత జౌళి శాఖ ఏడి విజయలక్ష్మి మరియు భూపాలపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు లకు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి మాజీ ఎంపీపీ తెలంగాణ రాష్ట్ర కార్మిక మినిమమ్ వేజెస్ బోర్డు మెంబర్ బాసని చంద్రప్రకాష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికుల కోసం చేపట్టిన రుణమాఫీ కార్యక్రమాన్ని స్వాగతించారు. కార్మికులకు రుణమాఫీ ద్వారా ఎంతో ప్రయోజనం చేకూరుతుందని, కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం తరపున రుణమాఫీ చేసి తోడ్పాటు అందించడం ఆనందకరమని ఈ సందర్భంగా తెలియజేశారు. రుణమాఫీతో కార్మికుల్లో మనోధైర్యం పెంపొంది ఉత్సాహంతో పనిచేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మికులు పాల్గొన్నారు.

### దామెర కుంట జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో

## జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకలు

### సరస్వతి దేవి కృపతో విద్యార్థులు మంచి విద్యాభ్యాసం అలవర్చుకోవాలి: సర్పంచ్ కోడిపెల్లి పద్మ రాము



కాటారం, జనవరి 23, మేజర్ సూర్య న్యూస్:జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని శుక్రవారం కాటారం మండలం దామెర కుంట గ్రామంలోని జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని క్రీడ పోటీలను నిర్వహించారు. విద్యార్థులకు ఓటు హక్కు ప్రాధాన్యతను వివరించారు. విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమం అనంతరం పాఠశాలలో వసంత పంచమి వేడుకలు నిర్వహించారు . ఉపాధ్యాయులు విద్య దేవత సరస్వతి దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించి, వసంత పంచమి ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కోడిపెల్లి పద్మ రాము మాట్లాడుతూ వసంత పంచమి విద్యా ఆరంభానికి, జ్ఞానానికి ప్రతీక అని, సరస్వదేవి కృపతో విద్యార్థులు మంచి విద్యాభ్యాసంతో పాటు సద్గుణాలు అలవర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ ముద్దం బాపు యాదవ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి సుధాకర్, పంచాయతీ కార్యదర్శి గంగాధర్, కారోబార్ దాము, అంగన్వాడి ఉపాధ్యాయురాలు త్రివేణి, వార్డ్ మెంబర్లు , గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## భక్తుల తాకిడి ఆదాయంలో కోత!



భీమదేవరపల్లి, జనవరి 23(మేజర్ న్యూస్ సూర్య): భీమదేవరపల్లి మండలం కొత్తకొండలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ భద్రకాళి సమేత వీరభద్రస్వామి ఆలయ హుండీ ఆదాయాన్ని శుక్రవారం లెక్కించినట్లు ఆలయ ఈవో కిషన్‌రావు తెలిపారు. జనవరిలో నిర్వహించిన వీరభద్రస్వామి జాతర బ్రహ్మోత్సవాల్లో భక్తులు సమర్పించిన కానుకల ద్వారా హుండీ ద్వారా రూ.26,78,181 నగదు ఆదాయం వచ్చినట్లు వెల్లడించారు. దేవాదాయ శాఖ పరిశీలకులు జి. సంజీవరెడ్డి పర్యవేక్షణలో హుండీ లెక్కింపు పారదర్శకంగా నిర్వహించినట్లు తెలిపారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా టిక్కెట్ల విక్రయాల ద్వారా రూ.27,49,470, వేలంపాటల ద్వారా రూ.31,51,000, హుండీ ఆదాయం రూ.26,78,181 కలిపి మొత్తం రూ.85,78,651 ఆదాయం వచ్చినట్లు ఈవో వివరించారు. ఈ మొత్తాన్ని కొత్తకొండ యూనియన్ బ్యాంక్ ఖాతాలో జమ చేసినట్లు స్పష్టం చేశారు. అయితే గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది ఆదాయం గణనీయంగా తగ్గినట్లు అధికారులు పేర్కొన్నారు. గత బ్రహ్మోత్సవాల్లో మొత్తం రూ.1,10,36,563 ఆదాయం రాగా, ఈ ఏడాది రూ.24,57,912 తక్కువగా నమోదైనట్లు లెక్కలు చూపుతున్నాయి. పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చినప్పటికీ ఆదాయం తగ్గడంపై భక్తులు, స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. టిక్కెట్ల విక్రయాలు, వేలంపాటల నిర్వహణ, ప్రచార లోపాలు, సౌకర్యాల కల్పనలో వైఫల్యాలే కారణమన్న అభిప్రాయం వినిపిస్తోంది. ఈ అంశంపై దేవాదాయ శాఖతో పాటు ఆలయ పాలకులు సమగ్రంగా సమీక్ష చేయాలని భక్తులు కోరుతున్నారు.

### మంత్రి సీతక్క పర్యటనలో

# తీవ్ర ఉద్రిక్తత



జనగామ జిల్లా సూర్యప్రతినిధి, జనవరి 23, మేజర్ న్యూస్ సూర్య: మంత్రి సీతక్క జనగామ పర్యటనలో తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకుంది.. శుక్రవారం జనగామ లోని పెంబర్తి క్రాస్ దగ్గర చాకలి ఐలమ్మ, దొడ్డి కొమరయ్య, సర్వాయి పాపన్నల విగ్రహావిష్కరణ కార్యక్రమానికి మంత్రి సీతక్క హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ కౌన్సిలర్ ను కొబ్బరికాయ కొట్టేందుకు ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆహ్వానించారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ పార్టీ కార్య క్రమం కాదంటూ అభ్యంతరం వ్యక్తం చేశారు కాంగ్రెస్ నేత లు. దీంతో ఇరువర్గాల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ఇరువర్గాల మధ్య వాగ్వాదం తీవ్ర స్థాయికి చేరడంతో కాంగ్రెస్, బిఆర్ఎస్ నేతల మధ్య తీవ్ర తోపులాట చేసుకుంది. ఎమ్మెల్యే పల్లా గో బ్యాక్ అంటూ నినాదాలు చేశారు కాంగ్రెస్ నేతలు. అక్కడే ఉన్న పోలీసులు అడ్డుకొని ఇరువర్గాలను చెదరగొట్టారు.

# జిల్లా అభివృద్ధి నా బాధ్యత

### ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తోంది

### రాష్ట్ర మంత్రి సీతక్క

### ములుగు మున్సిపాలిటీ పరిధిలో

### పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

### మేడారంలో ఇంటాక్ కన్వీనర్ పాండురంగా రావు

### రచించిన పుస్తకం ఆవిష్కరణ



ములుగు, ఫిబ్రవరి 23, మేజర్ న్యూస్ సూర్య : ములుగు జిల్లాలోని ప్రతీ గ్రామం అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని, ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం నిత్యం కృషి చేస్తోందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖా మంత్రి సీతక్క స్పష్టం చేశారు. శుక్రవారం ములుగు జిల్లా కేంద్రంతోపాటు మున్సిపాలిటీ పరిధిలోని రంగారావుపల్లి, మాధవరావుపల్లి, పాల్సాబ్‌పల్లి గ్రామాల్లో పర్యటించిన మంత్రి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. నాయకులు కాలనీలలో అభివృద్ధి పనులు చేపట్టాలన్నారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలని, స్వచ్ఛ గ్రామాలుగా ఉండేలా చూడాలన్నారు. ప్రజలు సైతం బాధ్యతగా వ్యవహరిస్తూ పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. మాధవరావుపల్లి, రంగారావుపల్లి గ్రామాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి మాధవరావుపల్లి గ్రామస్థులకు ఇబ్బందిగా మారిన చెత్త డంపింగ్ యార్డును అక్కడి నుంచి తరలిస్తామని హామీ ఇచ్చారు. ములుగులోని మార్కెట్ ఆవరణలో మహిళా భవనానికి భూమిపూజ చేసి నిర్మాణ పనులు ప్రారంభించారు. అనంతరం ఇందిరమ్మ చీరెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్,



కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చింతనిప్పుల భిక్షపతి, వంగ రవి, తదితరులు పాల్గొన్నారు.

**మేడారంలో తల్లుల చరిత్రపై రచించిన పుస్తకం ఆవిష్కరించిన మంత్రి**

మేడారం వనదేవతల గద్దెల వద్ద  నిట్ రిటైర్డ్ ప్రొఫెసర్ పాండు రంగారావు రచించిన సమ్మక్క సారలమ్మ జీవిత చరిత్ర పుస్తకాన్ని రాష్ట్ర మంత్రి సీతక్క



ఆవిష్కరించారు. గురువారం రాత్రి అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకొని చరిత్ర పుస్తకాన్ని అమ్మవార్లకు సమర్పించిన అనంతరం కలెక్టర్ దివాకర టీఎస్, ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్, ఐటీడీఏ పీవో చిత్రా మిశ్రా, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, పూజారులతో కలిసి పుస్తక ఆవిష్కరణ చేశారు. 800ల ఏళ్ల చరిత్ర కలిగిన తల్లుల జీవిత చరితను పుస్తక రూపంలోకి తీసుకువచ్చిన పాండురంగారావును అభినందించారు. తల్లుల ఆశీస్సులు అందరికీ ఉండాలని కోరుకున్నారు. ఈ  కార్యక్రమంలో అధికారులు, పూజారులు తదితరులు పాల్గొన్నారు.



# మేడారం వెళ్లే భక్తులు
# జాగ్రత్తగా వాహనాలు నడపాలి

### పోలీసు సిబ్బందికి సహకరించాలి

### జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్

### అటవీ ప్రాంత గ్రామాల రహదారుల పరిశీలన

భూపాలపల్లి, సూర్య ప్రతినిధి జనవరి 23 మేజర్ న్యూస్: మేడారం వెళ్లే భక్తులు జాగ్రత్తగా వాహనాలు నడపాలని పోలీసు సిబ్బందికి సహకరించాలని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ అన్నారు.మేడారం జాతర రహదారి ఏర్పాట్లను శుక్రవారం ఆయన పరిశీలించారు మేడారం జాతర సందర్భంగా భక్తుల రాకపోకల సౌలభ్యం భద్రతను దృష్టిలో ఉంచుకుని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ నార్లాపూర్ నుండి భూపాలపల్లి,నార్లపూర్ నుండి కాల్వపెల్లి మీదుగా కాటారం వరకు ఎగ్జిట్ మార్గాన్ని పరిశీలించారు. జాతర నుంచి తిరిగి వచ్చే వాహనాలు సాఫీగా,ఎలాంటి ఆటంకాలు లేకుండా ప్రయాణించేలా రహదారి పరిస్థితు





లను పరిశీలించి, అవసరమైన ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.అదేవిధంగా, జాతర విధుల్లో పాల్గొనే పోలీస్ సిబ్బందికి మెస్ సౌకర్యాలు, నివాస ఏర్పాట్లు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ  మాట్లాడుతూ, మేడారం నుండి నార్లాపూర్ మీదుగా భూపాలపల్లి వచ్చే మార్గంలో మూల మలుపులు అధికంగా ఉన్నందున వాహనదారులు అత్యంత జాగ్రత్తగా వాహనాలు నడపాలని సూచించారు. మూల మలుపుల వద్ద వాహనదారులకు ముందుగా హెచ్చరికలు అందించేలా అవసరమైన ఇండికేషన్ బోర్డులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.అలాగే జాతర సమయంలో పశువులను, రోడ్లపైకి రాకుండా చూడాలని వాటివల్ల రోడ్డు ప్రమాదం జరిగే అవకాశం ఉన్నందున వాటిని రాకుండా చూడాలని ప్రజలకు ఎస్పీ  విజ్ఞప్తి చేశారు.జాతర సందర్భంగా రహదారి భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, ప్రమాదాల నివారణకు భక్తులు, వాహనదారులు పోలీస్ సిబ్బందికి సహకరించాలని జిల్లా ఎస్పీ  కోరారు.

# మహా జాతరకు రావాలని చత్తీస్గడ్ సీఎంకు ఆహ్వాన పత్రిక



తాడ్వాయి జనవరి 23మేజర్ న్యూస్ సూర్య : ఛత్తీస్గఢ్ రాష్ట్రా రాజధాని రాయపూర్ కేంద్రంలో ఉన్న ముఖ్యమంత్రి  నివాసంలో శనివారం సమ్మక్క సారలమ్మ జాతర ఈనెల 28 నుంచి 31 వ వరకు జరిగే మహా జాతరకు రావాలని ఆ రాష్ట్ర సీఎంకు సమ్మక్క ప్రధాన పూజారి సిద్ధ బోయిన సురేందర్ ఆధ్వర్యంలో చత్తీస్గడ్ ముఖ్యమంత్రి  విష్ణు దేవ్ సాయిని  మర్యాద పూర్వకంగా  కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. ఆయన సాలుకూలంగా స్పందించి వస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి రాష్ట్ర నాయకులు పొదెం రవీందర్, వనవాసి కళ్యాణ్ పరిషత్ జిల్లా కార్యదర్శి మైపతి సంతోష్ కుమార్ ,భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు భరతపురం నరేష్, మండల ప్రధాన కార్యదర్శి బొల్లికొండ సాంబయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మేడారం భక్తులకు ఇబ్బంది లేకుండా చూడాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

### కమలాపూర్ మినీ మేడారం జాతర ఏర్పాట్ల పరిశీలన



భూపాలపల్లి, సూర్య ప్రతినిధి జనవరి 23 మేజర్ న్యూస్: మేడారం జాతరకు వెళ్లే భక్తులకు రవాణా పరంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు.శుక్రవారం ఆయన కాటారం నుండి మహా ముత్తారం వరకు, భూపాలపల్లి నుండి గొల్ల బుద్దారం వరకు ఉన్న ఆర్ అండ్ బి రహదారుల పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా రహదారుల మరమ్మత్తులు, గుంతల పూడ్చివేత, రోడ్డు వెడల్పు, సైన్బోర్డుల ఏర్పాటు, వీధి దీపాల నిర్వహణ వంటి అంశాలపై అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం కమలాపూర్లో జరుగనున్న మినీ మేడారం జాతర ఏర్పాట్లను పరిశీలించారు. భక్తులకు అవసరమైన తాగునీరు, విద్యుత్, మరుగుదొడ్లు, పారిశుధ్యం, పార్కింగ్ సౌకర్యాలు సమృద్ధిగా కల్పించాలని, భద్రతా చర్యలను కట్టుదిట్టంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు.జాతర సందర్భంగా భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున రవాణా నియంత్రణ, ట్రాఫిక్ మళ్లింపు ప్రణాళికలను ముందుగానే సిద్ధం చేయాలని, అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.మినీ మేడారం ఆలయ పూజారులకు భవన నిర్మాణ పనులను తక్షణమే ప్రారంభించాలని సంబంధిత శాఖ అధికారులకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. భవన నిర్మాణ పనులు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నిర్ణీత గడువులో పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి రమేష్, తహసీల్దార్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.








# ప్రతి ఓటర్ ఓటు హక్కు వినియోగించుకోవాలి

### వరంగల్ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్



హన్మకొండ, జనవరి 23, మేజర్ న్యూస్ సూర్య: ప్రజాస్వామ్యంలో18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడు ఓటర్ గా తమ పేరు నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ పిలుపునిచ్చారు. ఈ నెల 25న 16వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం ఐడిఓసి సమావేశ మందిరంలో జిల్లా అధికారులు, సిబ్బందితో కలెక్టర్ స్నేహ శబరిష్, ఓటర్లతో దేశ పౌరులుగా మేము ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో, దేశ ప్రజాస్వామ్య సంప్రదాయాలను, స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత, ప్రశాంత ఎన్నికల ప్రాభావాన్ని నిలబెడతాం. కులం, మతం, జాతి, వర్గం, భాషా పరమైన ఒత్తిళ్లకు ప్రభావితం కాకుండా ప్రతి ఎన్నికల్లో నిర్భయంగా ఓటు వేస్తాం' అని ప్రతిజ్ఞ చేయించారుఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటు హక్కు ప్రాధాన్యతను తెలియజేసేందుకు, ఆయా ఎన్నికల్లో అత్యధిక ఓటర్లు ఓటును సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించేందుకు జాతీయ ఎన్నికల సంఘం 2011 నుంచి ప్రతి ఏటా జనవరి 25ను జాతీయ ఓటర్ల నిర్వహిస్తోందన్నారు. ప్రజాస్వామ్య దేశంలో అందరికీ ఆమోద యోగ్యమైన, ఎక్కువ మంది ఆదరణను పొందిన పాలకులను మన ప్రజా ప్రతినిధులుగా ఎన్నుకునేందుకు ఓటు హక్కు కల్పించడం జరిగిందన్నారు. ఓటు హక్కు ప్రాధాన్యత గురించి గతంలో ప్రజలకు చాలా తక్కువగా అవగాహన ఉండేదని, ప్రస్తుతం జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహిస్తున్నందున ప్రతి పౌరుడు ఓటు విశిష్టతను తెలుసుకొనేందుకు అవకాశం కలిగిందన్నారు. ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు, ర్యాలీలు, విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆదనవు కలెక్టర్ రవి, డిఆర్డీఓ మేన శ్రీను, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐ సి పి ఆర్ చేసినా దక్కని ప్రాణం



దామెర, జనవరి 23, మేజర్ న్యూస్ సూర్య: దామెర పోలీస్ స్టేషన్ సమీపం లో శుక్రవారం దామెర కు చెందిన భాషబోయిన రాజాలు (58) పోలీస్ స్టేషన్ సమీపంలోని వాటర్ ట్యాంకు వద్ద కూర్చుని ఉన్నాడు.పక్కనే ఉన్న వారి తో మాట్లాడుకుంటూ అకస్మాత్తుగా కింద పడిపోయాడు. వెంటనే స్థానికులు అక్కడే విధుల్లో ఉన్న ఎస్ఐ కొంక అశోక్ కి సమాచారం అందించగా ఎస్ఐ చేరుకొని వెంటనే సిపీఆర్ చేశారు. ప్రాణాన్ని నిలిపేందుకు తన శాయశక్తుల ప్రయత్నం చేసిన ఫలితం లేకుండా పోయింది. వెంటనే 108 సిబ్బంది చేరుకొని అతన్ని పరిక్షించి అప్పటికే మృతి చెందినట్లుగా ధ్రువీకరించారు.దీంతో ఎస్సై అశోక్ మృతదేహాన్ని తన స్వహస్తాలతో ట్రాక్టర్ లో వేసి అతని ఇంటికి చేర్చారు. స్థానికులు ఎస్సై అశోక్ ని అభినందించారు.

# డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

### విద్యాసంస్థలు బహిరంగ ప్రదేశాలలో విస్తృత ప్రచారం నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్



మహబూబాబాద్ సూర్య ప్రతినిధి, జనవరి 23మేజర్ న్యూస్): డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు.శుక్రవారం కలెక్టరేట్ ఎన్ఐసి సమావేశ మందిరంలో జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి కిరణ్ కుమార్, జిల్లా పరిషత్ సీఈవో పురుషోత్తం, జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని సరిత, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి మదార్, సంబంధిత అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో మాదక ద్రవ్యాల నియంత్రణకు పక్కా కార్యా చరణ అమలు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.మాదక ద్రవ్యాల, డ్రగ్స్ నియంత్రణ కోసం చేపట్టిన చర్యలపై జిల్లా స్థాయి నార్కోటిక్,నార్కోటిక్ కంట్రోల్ సమావేశంలో జిల్లాలో నమోదు అవుతున్న ఎన్డీపీఎస్ కేసులు, గంజాయి సాగు నివారణ చర్యలు, మాదక ద్రవ్యాల వాడకం నివారణ కోసం శాఖల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, డ్రగ్స్ వినియో గం వల్ల కలిగే నష్టాలపై విస్తృత ప్రచా రం వంటి అంశాలపై చర్చించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డ్రగ్స్ నియంత్ర ణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని సూచించారు.మాదక ద్రవ్యాల రవాణా, సాగు వినియోగం నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు.మాదక ద్రవ్యాలకు బానిసైన వారిని గుర్తించి అవసరమైన చికిత్స, కౌన్సెలింగ్ అందించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అటవీశాఖ అధికారులు వారి పరిధిలోని అటవీ భూములు పరిశీలించి గంజాయి సాగు కనిపిస్తే వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం అందించాలన్నారు.జిల్లాలోని ఆసుపత్రులు, మెడికల్ దుకాణాల్లో స్టాక్ వివరాలను ప్రతి నెల తనిఖీ చేయాలని సూచించారు.చెడు అలవాట్లు వల్ల ఆరోగ్యం దెబ్బతింటుందని అన్నారు. జిల్లాలోని అన్ని విద్యాసంస్థలు,బహిరంగ ప్రదేశాలలో మాదకద్రవ్యాల నిరోధక చర్యలు విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు, సంస్కృతిక సారధి సభ్యులచే, సోషల్ మీడియా ప్రింటర్ ఎలక్ట్రానిక్ ప్రతినిధుల ద్వారా అవగాహన కల్పించాలని తెలిపారు. ఇంటెలిజెన్స్ విభాగం వారు ఆర్టీసీ బస్సులు, ట్రైన్స్ తదితర ప్రదేశాలలో నిత్యం తనిఖీలు నిర్వహించి నిఘా పెట్టాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ సర్కిల్ ఇన్స్పెక్టర్ చిరంజీవి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీను, కలెక్టరేట్ సూపరిడెంట్ రాజేష్,డాక్టర్ శ్రావణ్, సంబంధిత విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.



# పిఆర్‌సి వెంటనే అమలు చేయాలి



## టీఎస్ యు పి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావా రవి

వెంకటాపురం నూగూరు జనవరి 23 సూర్య మేజర్ న్యూస్: ములుగు జిల్లా వెంకటాపురం మండల పరిధిలో వీసం బుచ్చయ్య , ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ఎం ఆశ్రమ ప్రాధమిక పాఠశాల లక్ష్మి నగరం ఉద్యోగ విరమణ కార్యక్రమానికి టీఎస్ యు పి యఫ్ రాష్ట్ర అధ్యక్షులు, ఎస్ టి ఎఫ్ ఐ ప్రధాన కార్యదర్శి శ్రీ చావా రవి ముఖ్య అతిధులు గా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వీసం బుచ్చయ్య 39 సంవత్సరాలుగా ఉపాధ్యాయులుగా నిబద్ధతతో పనిచేసి గిరిజన విద్యార్థుల్లో వెలుగులు నింపారని కొనియాడారు.పేద పిల్లలకు తన స్వంత డబ్బులతో వారి అవసరాలు తీర్చి, చదువు కొనసాగేటట్లు చూసిన గొప్ప మానవతావాది వీసం బుచ్చయ్య ని కొనియాడారు. అదేసందర్భంలో రాష్ట్ర ప్రభుత్వం కొత్త పిఆర్సి అమలు





చేయక రెండున్నర సంవత్సరాలు కావస్తుంది, ఉద్యోగులకు వెంటనే పి ఆర్ సిఅమలు చేయాలని, పెండింగ్ బిల్లులు క్లియర్ చేయాలని, సిపిఎస్ ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్దఎత్తున ఉద్యమం చేస్తామని అన్నారు. వీసం బుచ్చయ్య ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమానికి టి ఎస్ యు టిఎఫ్ రాష్ట్ర కార్యదర్శులు గొప్ప సమ్మారావు, కె రంజిత్ కుమార్, ఎం వెంకటేష్,వెంకటాపురం (ఎన్) ఎంఈఓ జివివి సత్యనారాయణ , ములుగ ు జిల్లా అధ్యక్షులు పి సమ్మయ్య,ఉపాధ్యక్షులు జెవెంకటస్వామి, ప్రధాన కార్యదర్శి ఆర్ వాసుదేవరెడ్డి, వరంగల్ జిల్లా అధ్యక్షులు సృజన్ ప్రసాద్, జనగామ అధ్యక్షులు చంద్రశేఖర్, ములుగు జిల్లా కోశాధికారి ఎం వెంకటస్వామి, జిల్లా కార్యదర్శి కెచెంచయ్య,వివిధ సంఘాల జిల్లా బాధ్యులు, టీఎస్ యుటిఎఫ్ కార్యకర్తలు పెద్దఎత్తున హాజరయ్యారు.

# కాంట్రాక్ట్ యూనియన్ క్యాలెండర్ ఆవిష్కరణ



చిట్యాల, జనవరి 23 మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పని చేస్తున్న ట్రేడ్ కార్మికుల యూనియన్ క్యాలెండర్ ను ఆసుపత్రి సూపరిండెండెంట్ శ్రీకాంత్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరిండెంట్ అల్లాడి శ్రీకాంత్ మాట్లాడుతూ ఆసుపత్రి వచ్చే రోగుల పట్ల యూనియన్ నాయకులు అంకిత భావంతో పని చేసే మంచి పేరు తెచ్చుకోవాలన్నారు. తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ ఔట్స్ సోర్సింగ్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి కట్కూరి నరేందర్ మాట్లాడుతూ ఆసుపత్రిలో పని చేస్తున్న ఉద్యోగులకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను వర్తింపజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ క్రాంతి, ఎంప్లాయిస్ యూనియన్ జాయింట్ సెక్రెటరీ అంకం కిషోర్, నర్సింగ్ గ్రేడ్ 2 ఆఫీసర్ దేవిక, హెడ్ నర్స్ విజయకుమారి, బిట్ల రమణ. సాద స్వామి, చంద్రశేఖర్, బిక్షపతి, కుమార్ పాల్గొన్నారు.



## లక్ష్మిదేవర గుడికి ముగ్గు పోసిన సర్పంచ్ జాడి రాంబాబు



కన్నాయిగూడెం, జనవరి 23(మేజర్ న్యూస్ సూర్య ): ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం బుట్టాయిగూడెం గ్రామ పంచాయతీ ఎస్టీ కాలనీ పరిధిలో మంత్రి సీతక్క చొరవతో ఇటీవల 5 లక్షలతో మంజూరు చేసిన లక్ష్మి దేవర గుడి నిర్మాణ పనులను ముగ్గు పోసి నిర్మాణ పనులను బుట్టాయిగూడెం గ్రామ సర్పంచ్ జాడి రాంబాబు ప్రారంభించారు. లక్ష్మి దేవర గుడి నిర్మాణ పూజలో ముఖ్య అతిథులుగా కన్నాయిగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండీ, అప్సర్ పాషా పాల్గొని గుడి నిర్మాణ పనులకు టెంకాయ కొట్టి ముగ్గు పోసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బుట్టాయిగూడెం వార్డు సభ్యులు, లక్ష్మి దేవర గుడి పూజారులు, బుట్టాయిగూడేం కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ నాయకులు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులకు క్రీడా దుస్తుల పంపిణీ



చిట్యాల, జనవరి 23 మేజర్ న్యూస్: మండలంలోని నైన్ పాక, కొత్తపల్లి పాఠశాలకు చెందిన విద్యార్థులకు ఏకరూప క్రీడా దుస్తులు సర్పంచ్ లు నక్క భాస్కర్, పాశం పుష్పలతలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాద్యా యులుపాముకుంట్ల తిరుపత య్య అధ్యక్షతన జరిగిన కార్య క్ర మంలో రెండు పాఠశాలలకు చెందిన విద్యార్థులకు కొత్తపల్లి పాఠశాల ఉపాధ్యాయురాలు నలబై వేల రూపాయల గొట్టం శ్రీదేవి వారి బంధువులు ఆ ధ్వర్యంలో-విలువ గల క్రీడా దుస్తులను విద్యార్థులకు పంపిణీ చేశారు. అనంతరం సందర్భంగా సర్పంచ్ నక్క భాస్కర్ మాట్లాడుతూ పేద పిల్లలకు దుస్తువులు ఇచ్చిన శ్రీదేవి అభినందించి, పాఠశాల విద్యార్థులకు గణతంత్ర దినో త్సవం సందర్భంగంగా ఐదు వేల గేమ్స్ ప్రైజెస్ కోసం గ్రామ పాలక వర్గం విరాళంగా అందజేశారు. సర్పంచ్ నక్క భాస్కర్, పాలక వర్గానికి శాలువా సన్మానం చేశారు. ఈ కార్యకమంలో ఉపసర్పంచ్ గడ్డి రాములు, ఎర్రబెల్లి సుధాకర్, మేకల సతీష్, ఉయ్యాల రఘుపతి, బిక్షపతి, రాము, గవాస్కర్, ఇక్రమ్, శ్యాంసుందర్, సదానందం, హసీనా పాల్గొన్నారు.

## ఘనంగా సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు



చిట్యాల, జనవరి 23 మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని కాకతీయ ప్రైవేట్ పాఠశాలలో శుక్రవారం నేతాజీ సుభాష్ చంద్రబోస్ 129వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పరక్రమ దివస్ గా సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పాఠశాల కరస్పాండెంట్ ఎం డి రాజ్ మహమ్మద్ పూల మాలలతో అలంకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేతాజీ భారత దేశ స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొని ఆంగ్లేయులతో పోరాడడానికి 1943లో ఆజాద్ హింద్ ఫౌజ్ సంస్థను స్థాపించి అనేక మంది భారత దేశ యువకులను సైనికులుగా తయారు చేసి ఆంగ్లేయులతో యుద్ధం చేశాడని పేర్కొన్నారు. విద్యార్థులు సుభాష్ చంద్రబోస్ ను ఆదర్శంగా తీసుకొని దేశ సేవ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రౌడీ షీటర్ ను కమిషనరేట్ పరిధి నుండి బహిష్కరించిన సిపి



హనుమకొండ, జనవరి 23, మేజర్ న్యూస్ సూర్య : వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా మిల్స్ కాలనీకి చెందిన రౌడీషీటర్ వంచనగిరి సురేష్ కోతి సురేష్ ను వరంగల్ పోలీస్ కమిషనరేట్ నుండి బహిష్కరణ చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఉత్తర్వులు జారీ చేశారు. తొలిసారిగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ప్రజా శాంతి, భద్రతలకు భంగం కలిగిస్తున్న రౌడీషీటర్ వంచనగిరి సురేష్ కోతి సురేష్ పై హైదరాబాద్ సిటీ పోలీస్ చట్టం, 1348 ఫస్లి (వరంగల్ మెట్రోపాలిటన్ ఏరియా పోలీస్ చట్టం, 2015) లోని సెక్షన్ 26(1) ప్రకారం ఆరు నెలలు బహిష్కరణ ఉత్తర్వులు జారీ చేయబడ్డాయి. ఉత్తర్వుల జారీ అనంతరం మిల్స్ కాలని ఇన్స్పెక్టర్ రమేష్, ఎస్. ఐ మిథున్ నిందితుడు కోతి సురేష్ ను వరంగల్ పోలీస్ కమిషనరేట్ సరిహద్దులో సీపీ జారీచేసిన ఉత్తర్వులను అందజేశారు. మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్కు చెందిన వంచనగిరి సురేష్ రౌడీషీటర్గా గుర్తించబడిన వ్యక్తి కాగా, అతనిపై గతంలో పలు తీవ్రమైన నేర కేసులు నమోదై ఉన్నాయి. ఆయా కేసులు ప్రజలలో భయాందోళనలను సృష్టిస్తూ, శాంతియుత జీవన విధానానికి ఆటంకం కలిగించినట్లు పోలీసు రికార్డులు వెల్లడిస్తున్నట్లు తెలిపారు. అక్రమ కార్యకలాపాల కారణంగా ప్రజలు ఫిర్యాదులు చేయడానికి కూడా భయపడుతున్న పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో, అతనికి కారణాలు చూపించాలని నోటీసు జారీ చేయగా, సంబంధిత అధికారుల ఎదుట హాజరుకాలేదు. ఎలాంటి వ్రాతపూర్వక వివరణ ఇవ్వకపోవడంతో, అతని వైఖరి ప్రజా శాంతికి ముప్పుగా మారిందని నిర్ధారణకు వచ్చారు. అందువల్ల, ప్రజా ప్రయోజనాన్ని దృష్టిలో ఉంచుకుని, వంచనగిరి సురేష్ను వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధి నుంచి ఆరు (6) నెలల కాలానికి వెంటనే బయటకు వెళ్లాలని ఆదేశాలు జారీ చేయబడ్డాయని కోర్టు హాజరు కోసం మాత్రమే ముందస్తు అనుమతితో కమిషనరేట్ పరిధిలోకి ప్రవేశించేందుకు అనుమతి ఇవ్వబడుతుందని తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు కొనసాగుతాయని, ప్రజలు భయభ్రాంతులకు లోనుకాకుండా నేరాలపై సమాచారం అందించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రజలను కోరారు

## ప్లాస్టిక్ రహిత మేడారం అందరి లక్ష్యం

### ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేక



తాడ్వాయి జనవరి 23మేజర్ న్యూస్ సూర్య : అరణ్యమే ఆలయంగా ప్రకృతే దేవతలు అనే భావనకు ప్రతీకగా నిలిచే మేడారం మహా జాతరలో ప్లాస్టిక్ నివారణ అందరి లక్ష్యం అని ములుగు జిల్లా ఎస్పీ సుదీర్ రామ్ నాథ్ కేకన్ కోరారు. వనదేవతల సన్నిధిలో ప్రకృతిని కలుషితం చేయరాదన్న సంకల్పంతో 'ప్లాస్టిక్ రహిత మేడారం' లక్ష్యంగా పోలీస్ అధికారులు స్వచ్ఛందగా ఇతర శాఖల అధికారులసమన్వయంతో చర్యలు చేపట్టారు.జాతర పరిధిలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ను పూర్తిగా నిషేధానికి అడుగులు వేశారు.ప్లాస్టిక్ కవర్లతో కూడిన బఫ్ ప్లేట్లు, గ్లాసులు, బాటిళ్ల వినియోగాన్ని అరికట్టేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తున్నామన్నారు. వాటి స్థానంలో ప్రకృతి వరప్రసాదితమైన ఆకులతో తయారుచేసిన విస్తారాకుల వినియోగంపై అవగాహన కల్పిస్తున్నారు. ఈ క్రమంలో శ్రీ వినాయక గ్రామైఖ్య సంఘం ములుగు మండలం,జగ్గన్న పేట మహిళల ఆధ్వర్యంలో ఆకులతో తయారుచేసిన విస్తారాకులను పరిశీలించారు.గుడ్డతో తయారు చేసిన సంచులు, కాగితపు ప్యాకెట్లు వినియోగించాలంటూ భక్తులకు సూచించారు.వనదేవతలకు చేసే పూజలతో పాటు,వనాల పరిరక్షణ కూడా భక్తుల తమ బాధ్యతగా ఉండాలన్నారు.అందరి సహకారంతోనే ప్లాస్టిక్ రహిత మేడారం లక్ష్యం సాధ్యమని ఎస్పీ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకాన్ , ఆదివాసి నవనిర్మాణం సేన రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు కొర్స నరసింహమూర్తి, జిల్లా సమాఖ్య మేనేజర్ కిషన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## సుభాష్ చంద్రబోస్ అడుగు జాడల్లో నడవాలి



చిట్యాల, జనవరి 23 మేజర్ న్యూస్: దేశ స్వాతంత్రం కోసం పోరాడిన సుభాష్ చంద్రబోస్ అడుగు జాడల్లో నేటి యువత పయనించాలని అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి పుల్ల మల్లయ్య, అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమంలో వీరోచిత పోరాటంతో బ్రిటిష్ పాలకులకు సింహ స్వప్నమై భారతీయుల స్వాతంత్ర్య కాంక్షను ఎలుగెత్తి చాటిన ధీరుడు అన్నారు. దేశ సేవ ధైర్య సాహసాలు మరువలేనివని ఆయన చేసిన కృషిని కొనియాడారు. నేటి యువత ఆ మహనీయునిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గుర్రపు రాజేందర్, కట్కూరి రాజు, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గడ్డం కొమురయ్య, అంబేద్కర్ వాదులు గురుకుంట్ల కిరణ్, గడ్డం సదానందం, నేరెళ్ల చేరాలు, సాద యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## పెద్దతూండ్ల లో ఘనంగా వసంత పంచమి వేడుకలు



మల్హర్, జనవరి 23 మేజర్ న్యూస్ సూర్య : వేద త్రిపుర పీఠం ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా వసంత పంచమి వేడుకలు పెద్ద తూండ్ల గ్రామంలోని శ్రీ రాజరాజేశ్వరి దేవాలయం, శ్రీ దత్తాత్రేయ స్వామి ఆలయంలో వసంత పంచమిని పురస్కరించుకొని వేద త్రిపుర పీఠం సభ్యులచే ఘనంగా సర్వస్వతీ పూజలు స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్, ప్రాథమిక పాఠశాలలో అలాగే బ్రిలియంట్ గ్రామర్ స్కూల్ కు చెందిన విద్యార్థిని విద్యార్థులతో సరస్వతి దేవి పూజలు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చింతల పల్లి మలహల్ రావు, స్థానిక గ్రామ పెద్దలు ఆ పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### ఆశ వర్కర్ దూషించిన ఘటనపై

## డిప్యూటీ డిఎంహెచ్ ఓ విచారణ

### ఇరు వర్గాల నుండి వివరాల సేకరణ

### ఆశ వర్కర్ నుండి లిఖితపూర్వకంగా హామీ పత్రం తీసుకున్న అధికారులు



గణపురం రూరల్, జనవరి 23 మేజర్ న్యూస్ సూర్య: గణపురం ప్రాథమిక ఆరో గ్య కేంద్రం పరిధిలోని ఆశ వర్కర్ రమ బాలింతను వారి కుటుంబ సభ్యులను దూషించిన ఘటనపై శుక్ర వారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డిప్యూటీ డిఎంహెచ్ ఓ శ్రీదేవి, ప్రోగ్రాం ఆఫీసర్ దేవేందర్ లు విచారణ జరిపారు. స్థానిక వైద్యాధికారిని డాక్టర్ అల్లూరి అనూష సమక్షంలో ఆశా వర్కర్ తో పాటు కలెక్టర్ డిఎంహెచ్ ఓ కు ఫిర్యాదు చేసిన శివశంకర్ కుటుంబ సభ్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన ఘటనను ఫిర్యాదుదా రుడైన శివశంకర్ కుటుంబ సభ్యులు అధికారులకు వివరించారు. అదేవిధంగా ఆశ వర్కర్ రమ నుండి కూడా వివరాలు అడిగి తెలుసుకున్నారు. యువర్గాని నుండి వివరాలు సేకరించిన అధికారులు ఆశ వర్కర్ రమ ను లిఖితపూర్వకంగా లేక ఇవ్వాలని ఆదేశించారు. ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా వైద్య సిబ్బంది జాగ్రత్తగా ఉండాలని ఆదేశించారు.

### ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిశీలన



చిట్యాల, జనవరి 23 మేజర్ న్యూస్: మండలం లోని ఒడితల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్ర వారం సర్పంచ్ బండి భగవాన్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆసు పత్రికి వచ్చే బాధితులకు అందుతున్న సేవలను, వైద్యాధికారిని అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి ప్రాంగణంలో పరిశుభ్రతను పాటించాలని, రోగులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి డాక్టర్ రాగల్ల మౌనిక ను కోరారు. ఈ కార్యక్రమ ఉప సర్పంచి కాంపెల్లి శ్రీకాంత్, వార్డు సభ్యులు పట్టేం శంకరయ్య, పసునూటి రాజేందర్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు గట్టు రాజు పాల్గొన్నారు.

# ప్రీ-మెట్రిక్ స్కాలర్‌షిప్‌కు 100 శాతం నమోదు పూర్తి చేయాలి



## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్, జనవరి 23, మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ జిల్లాలో ప్రీ-మెట్రిక్ స్కాలర్షిప్ నమోదు ప్రక్రియను వంద శాతం పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. ఈ మేరకు శుక్రవారం జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ప్రీ-మెట్రిక్ స్కాలర్షిప్ రిజిస్ట్రేష్న సమీక్ష సమావేశం నిర్వహించారు.సమావేశంలో జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి భాగ్యలక్ష్మి , జిల్లా విద్యాధికారి రంగయ్య నాయుడు, మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, వరంగల్ జిల్లాకు ప్రీ-మెట్రిక్ స్కాలర్షిప్ కింద 2,421 మంది విద్యార్థుల లక్ష్యం నిర్దేశించబడగా, ఇప్పటివరకు కేవలం 40 శాతం మాత్రమే నమోదు పూర్తయ్యిందని తెలిపారు. మిగిలిన అర్హులైన విద్యార్థులందరినీ గుర్తించి, 100 శాతం నమోదు సాధించేలా అధికారులు సమన్వయంతో పనిచేయా లని సూచించారు.ప్రతి పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న ఎస్సీ విద్యార్థుల వివరాలను సేకరించి మండల విద్యాధికారులకు నివేదికలు అందించాలని ఆదేశించారు. ఆ వివరాల ఆధారంగా విద్యార్థులు కుల ధృవీకరణ పత్రం, ఆధార్తో అనుసంధానమైన బ్యాంక్ ఖాతా సిద్ధం చేసుకుని, మీ సేవ కేంద్రాల ద్వారా ప్రీ-మెట్రిక్ స్కాలర్షిప్కు దరఖాస్తు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో 9వ , 10వ తరగతులు చదువుతున్న ఎస్సీ విద్యార్థులందరూ ఈ పథకానికి అర్హులని, ఒక్కో విద్యార్థికి సంవ త్సరానికి రూ.3,500 స్కాలర్షిప్ అందజేస్తామని కలెక్టర్ వివరించారు.ఈ పథకానికి అవసరమైన పత్రాలుగా ఆధార్ కార్డు, ఆధార్ సీడెడ్ బ్యాంక్ ఖాతా, కుల ధృవీకరణ పత్రం, ఆదాయ ధృవీకరణ పత్రం, బోనఫైడ్ సర్టిఫికెట్, పాస్పోర్ట్ సైజ్ ఫోటో ఉండాలని తెలిపారు. వరంగల్ జిల్లాలోని అర్హులైన ప్రతి ఎస్సీ విద్యార్థి ఈ పథకం ద్వారా లబ్ధి పొందేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. కార్యక్రమానికి సంబంధిత అధికారులు మండల విద్య అధికారులు, పాల్గొన్నారు.

# మేడిగడ్డలో కొనసాగుతున్న సిడబ్ల్యూపి ఆర్ఎస్ బృందం పరీక్షలు

మహాదేవపూర్.జనవరి 23.మేజర్ న్యూస్ సూర్య: కాళేశ్వరం ప్రాజెక్టు లో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని అంబట్ పల్లి వద్ద నిర్మించిన మేడిగడ్డ (లక్ష్మి )బ్యారేజ్ పరీక్షలు వేగవంతంగా సాగుతున్నాయి. మెడిగడ్డబ్యారేజ్ ఏడవ బ్లాక్ లో పిల్లర్ కుంగిన విషయం విదితమే, మెడిగడ్డ బ్యారేజ్ పునరుద్ధరణ పనులు చేపట్టాలని నిర్ణయిం మేరకు నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ సూచనల ప్రకారం సి డబ్ల్యూ పి ఆర్ ఎస్ పూణే కు చెందిన నిపుణుల బృందం సభ్యులు పరీక్షలు చెప్పట్టారు. శుక్రవారం తాజాగా నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ సిఫార్సుల





మేరకు పుణే కు చెందిన షబీర్ లోనే ఆధ్వర్యంలో ముగ్గురు శాస్త్రవేత్తలు 1వ బ్లాక్ లో ఎన్ డి టి (నాన్ డిస్టక్టివ్) పరీక్షలను నిర్వహిస్తున్నారు. మెడిగడ్డ (లక్ష్మి )బ్యారేజీ పిల్లర్ కుంగుబాటుకు గురి కావడంతో నీటిని నిలువ ఉంచకూడదని ఎన్ డి ఎస్ ఏ కాళేశ్వరం ఇంజనీర్లకు సూచించింది. నీటి సామర్థ్యానికి అనుగుణంగా బ్యారేజీని పునరుద్ధరించేందుకు అవసరమైన సూచనలు చేయడంతో అందుకు అనుగుణంగా బ్యారేజ్ మరమ్మత్తులు చేపట్టడానికి పరీక్షలు చేస్తున్నారు.




# ఎంజీఎం పాఠశాలలో ఘనంగా శ్రీ వసంత పంచమి వేడుకలు

## చిన్నారులకు అక్షరాభ్యాసం

## సరస్వతి దేవికి ప్రత్యేక పూజలు




గణపురం రూరల్ జనవరి 23 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని చెల్పూర్ గ్రామపంచాయతీ పరిధి ఎంజీఎం పాఠశాలలో సర్వవిద్యలకు ఆధారం సకల శాస్త్రాలకు మూలం సరస్వతి దేవి అమ్మవారి జయంతి ని పురస్కరించుకుని విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు యాజమాన్యం శాస్త్రోక్తంగా పండితుల సమక్షంలో అష్టోత్తర శతనామాలతో శుక్రవారం ఘనంగా పూజలు నిర్వహించారు. అందులో భాగంగా కొత్తగా ప్రవేశం పొందిన చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం చేయించారు. తొమ్మిదవ, పదవ తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా పూజలో పాల్గొని చదువుల తల్లి దీవెనల కోసం అమ్మవారిని వేడుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గ్యాదంగి సతీష్ మాట్లాడుతూ మా పాఠశాలలో ప్రతి సంవత్సరం శ్రీ వసంత పంచమి రోజు సరస్వతి దేవిని కొలిచి విద్యార్థులకు సకల శుభాలు కలిగే విధంగా వారి జీవితంలో ఉన్నత ఆశయాలు చేరేవిధంగా పూజ నిర్వహించి ప్రతి విద్యార్థికి ఒక నోట్ బుక్, పెన్, పెన్సిల్ అందజేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు గ్యాదంగి తిరుపతి, గ్యాదంగి రమాదేవి, సిలువేరు శ్రీనివాస్, ప్రిన్సిపాల్ మధుకర్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# కాల పరిమితి ముగిసిన వాహనాలపై
# సత్వరమే చర్యలు చేపట్టండి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్

హనుమకొండ, జనవరి 23, మేజర్ న్యూస్ సూర్య: నియమ నిబంధనల ప్రకారం కాల పరిమితి ముగిసిన వాహనాలపై సత్వరమే చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో రోడ్డు భద్రతా కమిటీ సమావేశాన్ని ఆర్ అండ్ బి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించగా వివిధ శాఖల అధికారులు సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్ అండ్ బి, రవాణా, పోలీస్, ఇతర శాఖల అధికారులు రోడ్డు భద్రతకు సంబంధించిన వివిధ అంశాలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఆయా అంశాలపై అధికారులతో కలెక్టర్ చర్చించారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ మేడారం జాతర నేపథ్యంలో రోడ్డు మార్కింగ్ పనులు పూర్తి చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు ప్రజల్లో మరింత అవగాహన చర్యలు చేపట్టాలని అన్నారు. గత సంవత్సరం కన్నా ఈ సంవత్సరం రోడ్డు ప్రమాదాలు అధికంగా జరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదాలను నివారించేందుకు రోడ్డు డివైడర్ ల వద్ద సెంట్రల్ లైటింగ్ సిస్టం సరిగా పనిచేసే విధంగా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. అదేవిధంగా రోడ్డుకు ఇరువైపులా వాహనాలు నిలపకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రధాన




కూడళ్ల లో లైట్ల కెపాసిటీని పెంచాలని, ముఖ్యంగా హసన్పర్తి ఎల్కతుర్తి రోడ్డు, కే.యూ.సి. హసన్పర్తి పెద్ద చెరువు, ఆత్మకూరు తదితర ఏడు చోట్లను



ప్రమాద కేంద్రాలుగా గుర్తించడం జరిగిందని, ప్రమాదాలకు గల కారణాలు తెలుసుకొని చర్యలు చేపట్టాలని అన్నారు. యువత అధిక స్పీడ్ గా వెళ్లడం ద్వారా అధికంగా ప్రమాదాలకు గురి కావడం జరుగుతుందని, అందుకు గాను ఉన్నత విద్యను అభ్యసించే 18 సంవత్సరాలు దాటిన యువతకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. ప్రధాన రోడ్లపై సీ సీ కెమెరాలు ఏర్పాటు తోపాటు నిర్వహించాలని పోలీసు అధికారులను సూచించారు. 15 సంవత్సరాలు పూర్తయిన పాఠశాల వాహనాలకు ఫిట్నెస్ సర్టిఫికెట్ జారీ చేయడం జరగదని, రోడ్డుపై నడిపితే కఠిన చర్యలు తీసుకొంటామని హెచ్చరించారు.జిల్లాలో 7 ఓవర్ ,38 డ్రంక్ అండ్ డ్రైవ్ లోడ్ వాహనాలకు కేసులు నమోదు చేశామని రవాణా శాఖ ఉప కమిషనర్ సురేష్ రెడ్డి తెలిపారు. సమావేశంలో అడిషనల్ డీసీపీ ప్రభాకర్ రావు, రవాణా శాఖ ఉప కమిషనర్ సురేష్ రెడ్డి, డిటి ఓ వేణిగోపాల్ ఆర్ అండ్ బి ఈఈ సురేష్ బాబు, ఆర్టీసీ డిపో మేనేజర్ ధరమ్ సింగ్, జిల్లా ట్రాన్స్పోర్ట్ అధికారి వేణుగోపాల్, ఎం వి ఐ రమేష్ రాథోడ్, జి డబ్ల్యూఎంసి డి.ఈ. శ్రీకాంత్, డి.ఈ.ఓ గిరిరాజ్ గౌడ్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఫ్రొబెల్ పాఠశాలలో ఘనంగా వసంత పంచమి వేడుకలు

### సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం

గణపురం రూరల్, జనవరి 23 మేజర్ న్యూస్ సూర్య: గణపురం మండల కేంద్రంలోని ఫ్రొబెల్ మోడల్ పాఠశాలలో వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. నూతనంగా పాఠశాలలో చేరిన నర్సరీ విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.ఈ సందర్భంగా భాగంగా దక్షిణముఖ ఆంజనేయస్వామి దేవాలయ అర్చకులు వేద పండితులు శ్రీమాన్ గోవర్ధన వేణుగోపాలాచార్యులు సరస్వతి దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. విద్యా






దేవత అయిన సరస్వతీ మాతకు పుష్పార్చనలు, మంత్రోచ్ఛారణల మధ్య పూజలు నిర్వహించి, అనంతరం నూతన విద్యార్థులకు అక్షరాలు రాయించి విద్యాభ్యాసానికి శుభారంభం చేశారు. చిన్నారులు తమ తొలి అక్షరాలను రాయడం ద్వారా విద్యా ప్రయాణానికి తొలి అడుగు వేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ల్యాదల్ల కృష్ణ గౌడ్ మాట్లాడుతూ, తమ పాఠశాలలో గిజుబాయి ప్లే-వే (ఆటపాఠాలతో కూడిన) విద్యా విధానాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. చిన్నారుల మానసిక స్థాయిని దృష్టిలో ఉంచుకుని ఆటలు, పాటలు, చిత్రాలు, కథల ద్వారా విద్యను అందిస్తూ, విద్యార్థులను అన్ని విభాగాలలో ముందుండేలా సన్నద్ధం చేస్తున్నామని పేర్కొన్నారు.అలాగే పాఠశాల ఉపాధ్యాయులు ప్రతినెలా గిజుబాయి శిక్షణ కార్యక్రమాల్లో పాల్గొంటూ, విద్యార్థులకు ఉత్తమ బోధన పద్ధతుల ద్వారా ఆధునిక విద్యా



విధానాలలో బోధన చేస్తున్నారని తెలిపారు. విద్యార్థులు ఈ పోటీ ప్రపంచాన్ని ధైర్యంగా ఎదుర్కొనేలా సాంకేతిక అంశాలపై అవగాహన కల్పిస్తూ, వారి నైపుణ్యాలను మెరుగుపరుస్తున్నామని అన్నారు.ప్రతి విద్యార్థి సంతోషంగా, ఉత్సాహంగా పాఠశాలకు వచ్చే విధంగా సురక్షితమైన, ఆహ్లాదకరమైన అనుకూల వాతావరణాన్ని పాఠశాలలో ఏర్పాటు చేస్తున్నామని ప్రిన్సిపాల్ వివరించారు. విద్యతో పాటు నైతిక విలువలు, సంస్కారం, క్రమశిక్షణ కూడా విద్యార్థుల్లో పెంపొందించడమే పాఠశాల ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పబ్బ శివశంకర్ గౌడ్, డైరెక్టర్లు ల్యాదల్ల యాదగిరి గౌడ్, సుంకరి జగన్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రహదారి భద్రత.. జీవితానికి రక్షణ

## - రోడ్డు భద్రత నియమాలు పాటించాలి




దేవరుప్పుల జనవరి 23 మేజర్ న్యూస్ (సూర్య): రోడ్డు ప్రమాదాల నియంత్రణ, ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా నిర్వహిస్తున్న జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను దేవరుప్పుల గ్రామ సర్పంచ్ పెద్ది కృష్ణ మూర్తి గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారభించగా జనగామ జిల్లా అసిస్టెంట్ మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ స్వేత, దేవరుప్పుల మండల విద్యాశాఖ అధికారిని గుంటిపెల్లి కళావతి, ప్రొబేషనల్ డిప్యూటీ తహశీల్దార్ వేణు మండల పరిషత్ కార్యాలయ సూపరిండెంట్ పుష్పలత సంయుక్తంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా 'ట్రాఫిక్ రూల్స్ ను పాటిద్దాం-రోడ్డు ప్రమాదాలను నివారిద్దాం' అనే నినాదంతో విద్యార్థులు, పోలీస్ సిబ్బంది కలిసి భారీ అవగాహన ర్యాలీని దేవరుప్పుల మండలకేంద్రంలో ప్రధాన చౌరస్తా రహదారిలో నిర్వహించారు. ఈ ర్యాలీ ప్రధాన కూడలి నుంచి ప్రారంభమై అంబేద్కర్ చౌరస్తా వరకు కొనసాగింది. ర్యాలీ సందర్భంగా రోడ్డు భద్రతా నినాదాలు చేస్తూ ప్రజలను చైతన్యపరిచారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ దేశంలో ప్రతి గంటకు సగటున 55 రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని సర్వేలు వెల్లడిస్తున్నాయని, మద్యం సేవించి వాహనాలు నడపడం, సెల్?ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం, ర్యాష్ డ్రైవింగ్ వంటి నిర్లక్ష్య చర్యల వల్ల ప్రమాదాలు ఎక్కువవుతున్నాయని, రోడ్డు ప్రమాదాలు మరణాలకు ప్రధాన కారణంగా మారాయని, ముఖ్యంగా యువకులే ఎక్కువగా ప్రమాదాల బారిన పడుతున్నారని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్ డ్రైవర్లు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని, ప్రమాదాలు రోజువారీ జీవితంలో సాధారణంగా మారిపోతున్నాయని, ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని, ప్రమాదానికి గురైన వారికి తక్షణ వైద్యసేవలు అందించడం వైద్యశాఖ బాధ్యతని, సామాజిక స్పృహతో కుటుంబాలను దృష్టిలో ఉంచుకుని వాహనాలు నడిపితే ప్రమాదాలు గణనీయంగా తగ్గుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవరుప్పుల, కామారెడ్డిగూడెం ప్రధానోపాధ్యులు విష్ణువర్ధన్ రెడ్డి, రాజేంద్ర కుమార్, ఆర్డీవో సిబ్బంది శ్రీనివాస్, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయురాళ్లు వెంకటేష్, రమేష్, ప్రకాష్, రాజన్న, నవీన్, జయాకర్, లక్ష్మణ్, సురేష్ బాబు, లలిత, భాగ్యలక్ష్మి, నర్సింహులు, రవీందర్, రాంచందర్, యాకస్వామి, మంజుల, తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ రేషన్ కార్డులు పూర్తి చేయండి

## - అశోక్‌నగర్ ఇండిపెండెంట్ 7 వార్డునెంబర్ జనగం లావణ్య ప్రవీణ్



నర్సంపేట ఖానపూరం జనవరి 23సూర్య (మేజర్ న్యూస్) నర్సంపేట నియోజకవర్గం ఖానపురం మండలంలోని అశోక్ నగర్ గ్రామ 7వ వార్డ్ లో పెండింగ్ ఉన్న రేషన్ కార్డ్స్ పూర్తి చేయాలనీ ఈ సందర్బంగా వార్డ్ నెంబర్ జనగం లావణ్య ప్రవీణ్ మాట్లాడుతూ మా వార్డు లో కొన్ని కుటుంబల రేషన్ కార్డ్స్ పెండింగ్ ఉన్నాయ్ వాటి వెంటనే పూర్తి చేయాలని కోరారు. అందులో మోకాళ్ళ నిరోష భర్త శ్రీను, అప్లికేషన్ నెంబర్ ఎఫస్సి 022506692777,దంతల సరళ భర్త అమర్నాద్ ఎఫస్సి 022505356050, దుబ్బ అంబిక, భర్త ప్రశాంత్, అప్లికేషన్ నెంబర్ ఎఫ?స్సి 022506682678, నాయిని సులోచన రెడ్డి, ఎఫ?స్సి022505319324 వీళ్ళు అప్లికేషన్ చేసి 6 నెలలు దాటినా ఇప్పటివరకు జిల్లా సివిల్ సప్లై కార్యాలయంలోని పెండింగ్ ఉంది. సంబంధించిన సివిల్ సప్లై జిల్లా అధికారి వీటిని పరిశీలించి పూర్తిచేసి వీరి కుటుంబాలకు రేషన్ కార్డ్స్ ఇప్పియాలని కోరుతున్నాం.

# పంచాయతీ రాజ్ ఉద్యోగుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



భీమదేవరపల్లి, జనవరి 23(మేజర్ న్యూస్ సూర్య): తెలంగాణ పంచాయతీ రాజ్ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం నూతన క్యాలెండర్?ను శుక్రవారం భీమదేవరపల్లి మండల సమితి ఆధ్వర్యంలో ఎంపీడీవో వీరేశం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పంచాయతీ రాజ్ వ్యవస్థలో నాల్గవ తరగతి ఉద్యోగుల సేవలు ఎంతో కీలకమని అన్నారు. గ్రామస్థాయిలో పాలన సజావుగా సాగేందుకు వారు అంకితభావంతో పనిచేస్తున్నారని పేర్కొన్నారు. ఉద్యోగుల సంక్షేమానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు వారికి మరింత ఉత్సాహాన్నిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ సునీత రాణి, సూపరింటెండెంట్ అనురాధ, నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం మండల సమితి అధ్యక్షుడు చెరుకు సదానందం, జిల్లా కోశాధికారి మాడుగుల రాజమౌళి, శ్రీకాంత్, అరుణ్, అఖిల్, జమున తదితరులు పాల్గొన్నారు.

# పల్లా రాజేశ్వర్ రెడ్డి ఖబర్దార్

## - మాజీ ఎంపీటీసీ మొహమ్మద్ మసూద్



బచ్చన్నపేట జనవరి 23 మేజర్ న్యూస్( సూర్య) మంత్రి సీతక్క జనగామలో పలు అభివృద్ధి కార్యక్రమాలు శంకుస్థాపనల కోసం విచ్చేసిన సందర్భంలో పల్లా రాజేశ్వర్ రెడ్డి ఒక శాసనసభ్యుడీ హోదాలో ఉండి గతి తప్పి,మతి పోయి, స్థిమితం కోల్పోయి, సంస్కారం హీనుడి గా మాట్లాడినటువంటి అనుచిత వ్యాఖ్యలు వింటూ ఊరుకోబోమని నాలుక చీరేస్తామని కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ మహమ్మద్ మసూద్ హెచ్చరించారు స్థానికేతరునివి నీకే అంత ఉంటే మా నాయకులు స్థానికులు మేము స్థానికులం మాకెంత ఉండాలి అన్నారు జనగామ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడానికి రాలేదని జనగామ నియోజకవర్గాన్ని దోచుకో పోవడానికి వచ్చావ్ అని అన్నారు నీవు వాడిన పదజాలం బహిరంగంగా నిరక్షరాస్యులు కూడా వాడరని ఖబర్దార్ పల్లా అని హెచ్చరించారు.


# రైతు,కార్మిక సంఘాల నాయకులు మిర్చి వ్యాపారస్తుల సమావేశం వాయిదా



కేసముద్రం, జనవరి 23, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం వ్యవసాయ మార్కెట్ ఛాంబర్ లో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవ రెడ్డి అధ్యక్షతన శుక్రవారం రైతు సంఘ నాయకులు, కార్మిక సంఘ నాయకులు, మిర్చి వ్యాపారస్తులతో మిర్చి మార్కెట్ ప్రారంభ విషయమై సమావేశం ఏర్పాటు చేశారు. కాగా ఈ సమావేశంలో రైతు సంఘం, కార్మిక సంఘ నాయకులు, వ్యాపారస్తు ల మధ్య ఏకాభిప్రాయం కుదరనందున సమావేశాన్ని ఫిబ్రవరి 2వ తేదికి వాయిదా వేసినట్లు మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి తెలిపారు. ఈకార్యక్రమంలో పలువురు వ్యాపారస్తులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, కార్మిక సంఘం, రైతు సంఘం నాయకులు, మార్కెట్ ప్రత్యేక హోదా కార్యదర్శి అమరలింగే శ్వర రావు,అధికారులు పాల్గొన్నారు.

# అధికారులు మారినా సూచిక బోర్డు మారలే!

- కొత్తగూడ ఎంఆర్‌సీలో పాత ఎంఈవోల పేర్లే దర్శనం
- అధికారుల పనితీరుకు, అలసత్వానికి అద్దం పడుతోందనే విమర్శలు
- గందరగోళంలో ఉపాధ్యాయులు, సందర్శకులు




కొత్తగూడ జనవరి 23 (మేజర్ న్యూస్ (సూర్య) విద్యాశాఖలో బదిలీలు జరిగి కొత్త అధికారులు బాధ్యతలు చేపట్టారు. కానీ మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల కేంద్రంలో మాత్రం ఇంకా పాత అధికారుల హవానే కనిపిస్తోంది.అదెక్కడో కాదు, సాక్షాత్తు కార్యాలయ సూచిక బోర్డు పైన. బదిలీలు జరిగి రోజులు గడుస్తున్నా బోర్డును అప్డేట్ చేయడంలో అధికారులు ఎందుకు అలసత్వం వహిస్తున్నారు దీనివల్ల కలుగుతున్న ఇబ్బందులేంటి చూడండి.ఇది మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల వనరుల కేంద్రపరిస్థితి. మండల విద్యా వ్యవస్థకు గుండెకాయ లాంటిది. ఇటీవలే ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఇక్కడ పనిచేస్తున్న ఎంఈవోలు (వీజూాం) బదిలీపై వెళ్లారు. వారి స్థానంలో కొత్త అధికారులు బాధ్యతలు కూడా స్వీకరించారు. పరిపాలనలో మార్పులు జరిగాయి.కానీ, కార్యాలయంలో ఉన్న ఈ నేమ్ బోర్డును మాత్రం చూడండి. ఇక్కడ ఇంకా పాత ఎంఈవోల పేర్లే దర్శనమిస్తున్నాయి. అధికారులు మారి చాలా రోజులు అవుతున్నా.. ఈ సూచిక బోర్డులో పేర్లు మార్చే ప్రయత్నం కూడా చేయకపోవడం విమర్శలకు తావిస్తోంది.దీంతో కార్యాలయానికి వచ్చే ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఇతర సందర్శకులు తీవ్ర గందరగోళానికి గురవుతున్నారు. ఇది చిన్న విషయమే అయినా.అధికారుల పనితీరుకు, అలసత్వానికి అద్దం పడుతోందని, ఇప్పటికైనాతాజా అధికారుల వివరాలతో బోర్డును సవరించాలని స్థానికులు కోరుతున్నారు.

# పలు అభివృద్ధి పనులకు నేడు శంకుస్థాపన చేయనున్న పలువురు మంత్రులు, సీఎం సలహాదారులు వేం

## - మంత్రులు పర్యటన నేపథ్యంలో జిల్లా ఎస్పీ పరిశీలన



కేసముద్రం, జనవరి 23, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మున్సిపాలిటీ కేంద్రంలో ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి,రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, ధనసరి సీతక్క, వాకాటి శ్రీహరి బుధవారం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్న నేపథ్యంలో మహబూబా బాద్ జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ పర్యటించి పరిశీలించారు.ఈ సందర్భంగా హెలిప్యాడ్ స్థలం, సమావేశ వేదిక, వీఐపీ రూట్ మ్యాప్, పార్కింగ్ ప్రదేశాలు, ప్రజల రాకపోకల నియంత్రణ ఏర్పాట్లను ఎస్పీ డాక్టర్ శబరీష్ క్షుణ్ణంగా పరిశీలించారు.అనంతరం సంబంధిత పోలీస్ అధికారులు,సిబ్బందితో భద్రతా ఏర్పాట్లపై వీఐపీల రాకపోకలు, ప్రజల భద్రత దృష్ట్యా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ఉండేందుకు కట్టు దిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని అధికారులకు జిల్లా ఎస్పీ స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు.ఈ కార్యక్రమం లో మహబూబాబాద్ డిఎస్పీ తిరుపతిరావు, కేసముద్రం సీఐ సత్యనారాయణ, ఎస్సై క్రాంతి కిరణ్ పాల్గొన్నారు.

# రైతులు ఇబ్బంది పడకుండా ప్రత్యేక ఫర్టిలైజర్ సెల్ పాయింట్ ఏర్పాటు

## - సర్పంచ్ నాయిని పద్మ సత్యపాల్ రెడ్డి
## - సెల్ పాయింట్ ని ప్రారంభించిన సర్పంచ్




నెల్లికుదురు జనవరి 23 మేజర్ న్యూస్(సూర్య) రైతులు యూరియా కోసంఅనేక ఇబ్బందులు పడుతున్నారనియూరియా పంపిణీ కోసం ప్రత్యేక ఫెర్టిలైజర్ సెల్ పాయింట్ ని ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ నాయిని పద్మ సత్యపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని శ్రీరామగిరి పిఎసిఎస్ పరిధిలోఆలేరు క్లస్టర్ లోఇండియన్ పెట్రోల్ బంక్ పక్కనరైతులకు అందుబాటులో యూరియా అందేలా ఫర్టిలైజర్ సేల్ పాయింట్ని సర్పంచ్ నాయినిపద్మ కొబ్బరికాయ రిబెన్ కట్ చేసిప్రారంభించారు. అనంతరంవారు మాట్లాడుతూ రైతులు యూరియాకోసం టోకెన్లు తీసుకున్నప్పటికీ లైన్లో నిలబడిఎదురుచూపులతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆలోచించి క్లస్టర్ పరిధిలోని రైతులకుఈ సేల్ పాయింట్ వద్ద యూరియా బస్తాలు తీసుకునే విధంగా ఏర్పాటు చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలోశ్రీరామగిరి సొసైటీ పర్సన్ ఇన్చార్జ్ కే రమేష్,సీఈఓ కత్తుల వెంకన్న,ఏఈఓ మణికంఠ, తొర్రూరు ఏఎంసీ మార్కెట్ డైరెక్టర్ కాలేరు మల్లేశం,హేమ్లతండా సర్పంచ్ గుగులోతు అరుణ భాస్కర్,ఉప సర్పంచ్, నరసింహులగూడెంసర్పంచ్ గొడుగుజ్యోతిరామ కృష్ణ, సొసైటీ సిబ్బంది గండి వెంకన్న, శ్రీరామ్,రంజిత్,మాల్సూర్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు యూనిఫాం అందజేత



మరిపెడ,జనవరి 23,మేజర్ న్యూస్(సూర్య):మరిపెడ మండలం గాలివారిగూడెం పాఠశాలలో విద్యార్థులకు స్థానిక సర్పంచ్ నారెడ్డి కవిత సుదర్శన్ రెడ్డి యూనిఫామ్,వైట్ షూస్ అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు నారెడ్డి శేఖర్ రెడ్డి,ఉపసర్పంచ్ బల్లెం ఎల్లయ్య,వార్డు సభ్యులు ఏడేల్లి వెంకన్న,గ్రామ పెద్దలు చరమళ్ళ వెంకన్న,శవగాని ఉపేందర్,స్కూల్ ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు

## జాతీయ ఓటరు దినోత్సవం సందర్బంగా ప్రజలను చైతన్యపరచాలి
### - తహశీల్దార్ నాగరాజు



బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,జనవరి 23. బయ్యారం మండల కేంద్రంలోని జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా మండలంలోని తహశీల్దార్ కార్యాలయంలో,ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ ఓటర్ దినోత్సవ ప్రతిజ్ఞను మండల తహశీల్దార్ నాగరాజు ఆధ్వర్యంలో విద్యార్థులతో చేపించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ నాగరాజు మాట్లాడుతూ నా దేశం – నా ఓటు అనే నినాదంతో అర్హత గల ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకునేలా వివిధ కార్యక్రమాల ద్వారా ప్రజలను చైతన్య పరచడానికి కార్యక్రమాలు నిర్వహిస్తున్నమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ దేవేంద్ర చారి,ఆరలు సందీప్,ఉపేందర్,బిఎల ల,జిపిఓ లు,కళాశాల ప్రిన్సిపాల్,అధ్యాపక బృందం,విద్యారిని విద్యార్థులు,పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## బయ్యారాన్ని నియోజకవర్గం చేయాలి
### - జిల్లా మాజీ చైర్ పర్సన్ అంగోత్ బిందు





బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,జనవరి 23. బయ్యారం మండలాన్ని నియోజకవర్గ కేంద్రంగా చేయాలని మహబూబాబాద్ జిల్లా మాజీ జడ్పీ చైర్పర్సన్ అంగోత్ బిందు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని కోదండరామ ఫంక్షన్ హాల్ లో నియోజకవర్గ సాధన సమితి కన్వీనర్ బానోత్ చందర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆమె పాల్గొని మాట్లాడుతూ గార్ల, బయ్యారం, గంగారం, కొత్తగూడ, మండలాలను కలుపుతూ బయ్యారం మండల కేంద్రాన్ని నియోజకవర్గంగా ఏర్పాటు చేయడం ద్వారా అభివృద్ధికి దోహదపడుతుందని అన్నారు.సమీప భవిష్యత్తులో పునర్విభజన జరిగితే బయ్యారాన్ని నియోజకవర్గంగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ సాధన కమిటీ సభ్యులు,మాజీ పిఎసిఎస్ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి,మాజీ ఎంపీపీ గుగులోతు కిషన్ నాయక్,మాజీ ఎంపీటీసీ సనప సోమేష్,ఎనుగుల ఐలయ్య,తుమ్మల శ్రీనివాస్, మండలంలోని గ్రామ సర్పంచులు,ఉప సర్పంచులు,వార్డ్ మెంబర్లు పాల్గొన్నారు.అనంతరం జేఏసీ నాయకులు మండల తాహశీల్దార్ నాగరాజుకు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. నియోజకవర్గ ఏర్పాటుకు సహకరించాలని నాయకులు కోరారు.

## సీఎం సహాయక నిధి చెక్కును అందించిన సర్పంచ్ భూక్య మంగీలాల్



గూడూరు జనవరి 23 మేజర్ న్యూస్( సూర్య):మహబూబాద్ శాసనసభ్యులు భూక్య మురళి నాయక్ ఆదేశాలతో సీతానగర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు మాసాడి మల్లేష్ ఆధ్వర్యంలో సీతానగర్ గ్రామానికి చెందిన బోడ స్వాతి తండ్రి మాన్సింగ్ అనారోగ్యంతో హాస్పిటలైజేషన్ అయినందుకు సీఎం సహాయక నిధి నుండి 82 వేల రూపాయలు చెక్కు గ్రామ సర్పంచ్ భూక్య మంగీలాల్ నాయక్ చేతుల మీదుగా అందజేశారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తౌట్ రెడ్డి నరేందర్ రెడ్డి, వార్డ్ మెంబర్ మహేందర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తౌట్ రెడ్డి జలంధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణపల్లి ఎంపీపీఎస్ పాఠశాలకు సౌండ్ బాక్స్ వైర్లెస్ స్పీకర్ బహుకరణ



గూడూరు జనవరి 23 మేజర్ న్యూస్( సూర్య): మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థుల అవసరాల కోసం బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన ఆర్.ఎం.పి పి.ఎం.పి గూడూరు టౌన్ అధ్యక్షులు భూపతి శ్రీనివాస్ సౌండ్ బాక్స్ వైర్లెస్ స్పీకర్ ను విరాళంగా అందజేశారు ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్ మల్లయ్య ఉపాధ్యాయ బృందం సునంద, కన్న వెంకన్న, హరి, రజిత, అంగన్వాడీ టీచర్ పారిజాతం విద్యార్థులు అందరూ కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ పూణెం యాకయ్య, సమ్మెట శ్రీనివాస్, బొల్లి సారయ్య, జున్నూరు వెంకన్న, గ్రామ కార్యదర్శి బోడ రమేష్, డోనికల కుమారస్వామి,వార్డ్ మెంబర్ బత్తుల వివేక్, కారింగుల శ్రీనివాస్, పొడకంటి క్రాంతి, శ్రీనివాస్,మునేందర్, పస్తం లక్ష్మయ్య పాల్గొన్నారు.

## ఘనంగా సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు
### - దేశ స్వాతంత్రం కోసం పోరాడిన మహనీయుడు నేతాజీ
### - ఎస్సై పిల్లల రాజు



దంతాలపల్లి,జనవరి 23 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని దంతాలపల్లి,పెద్దముప్పారం గ్రామాల్లో శుక్రవారం బిజెపి మండల శాఖ అధ్యక్షుడు భరత్ కుమార్ గౌడ్,మండల నాయకుడు,గ్రామ 12 వ వార్డు సభ్యులు పోలంపల్లి రమణ శర్మ ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ 129 వ జయంతి వేడుకలు బూత్ స్థాయిలో ఘనంగా నిర్వహించారు.కార్యక్రమానికి స్థానిక ఎస్సై పిల్లల రాజు హాజరై నేతాజీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆజాద్ హింద్ ఫోజ్ ను ఏర్పాటు చేసి భరత మాత దాస్య శృంఖలాలు తెంచేందుకు నిర్విరామంగా కృషి చేసిన మహనీయుడు నేతాజీ అన్నారు.బిజెపి మండల అధ్యక్షుడు భరత్ మాట్లాడుతూ నేతాజీ మీ రక్తాన్ని నాకు ఇవ్వండి మీకు స్వతంత్రం ఇస్తా అనే నివాదాన్ని తీసుకొచ్చి దేశ ప్రజల్లో భక్తి భావాన్ని,దృడ సంకల్పాన్ని నింపారని,బ్రిటిష్ కి వ్యతిరేకంగా పోరాటం చేశారని,ప్రజల్లో చైతన్యాన్ని,దేశభక్తిని జాతీయ వాదాన్ని నింపి, బ్రిటిష్ వాళ్ళ గుండెల్లో దడ పుట్టించే విధంగా దేశ రక్షణ కై పోరాటం చేశారని నేతాజీ సేవలను కొనియాడారు.కార్యక్రమంలో మండల నాయకులు పోలోజు భీష్మ ,సత్యనారాయణ,ఎన్నం రమేష్,కట్టా సత్తయ్య,ఈగ రామ్మూర్తి, ఆంజనేయులు,బండి నర్సయ్య,షణ్ముఖ చారి,డాక్టర్ హరి,ప్రవీణ్ కుమార్, ఉప్పలయ్య,రమేష్,రామన్న, ఉపేందర్,మాధవన్,చందు,గౌతమ్ పాల్గొన్నారు.

# నెల్లుట్ల గ్రామ పంచాయతీ నర్సరీలో ఘనంగా 'బ్యాగ్ ఫీలింగ్' కార్యక్రమం

**- గ్రామ అభివృద్ధిలో భాగంగా నర్సరీ పనుల ప్రారంభం**
**- సర్పంచ్ నర్సింగ రామకృష్ణ**



లింగాలఘణపురం జనవరి 23 మేజర్ న్యూస్ (సూర్య) : స్థానిక గ్రామ పంచాయతీ నర్సరీలో మొక్కల పెంపకానికి అవసరమైన బ్యాగ్ ఫీలింగ్ (సంచులలో మట్టి నింపే) కార్యక్రమాన్ని సర్పంచ్ నర్సింగ రామకృష్ణ అధికారికంగా ప్రారంభించారు. రాబోయే కాలంలో గ్రామాన్ని పచ్చదనంతో నింపేందుకు ఈ నర్సరీ కీలక పాత్ర పోషిస్తుందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ఉపాధి హామీ కూలీలు పాల్గొని బ్యాగులలో మట్టిని నింపే ప్రక్రియను చేపట్టారు. గ్రామంలో పచ్చదనాన్ని మెరుగుపరచడానికి అందరూ సమన్వయంతో పనిచేయాలని అధికారులు మరియు నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు మరియు గ్రామ నాయకులు ఉత్సాహంగా పాల్గొన్నారు ఉప సర్పంచ్ దామెర కావ్య ప్రభాకర్,పంచాయతీ కార్యదర్శి రొండ్ల శ్రీనివాస్ రెడ్డి,వార్డ్ మెంబర్లు కొయ్యడ అనిల్ గౌడ్, తాండ్ర భరత్,పి ఏ సి ఎస్ డైరెక్టర్: గుర్రం బాలరాజు గౌడ్,జిల్లా సంయుక్త కార్యదర్శి: దామెర నాగరాజు,ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు నర్సింగ రమేష్,గ్రామశాఖ అధ్యక్షుడు బత్తిని అశోక్ కుమార్ గౌడ్,సిబ్బంది, కారాబార్ చెరుకు అజయ్, కొయ్యడ మలింగం, కొత్తకొండ గంగాధర్, నల్ల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ ఆధ్వర్యంలో సుభాష్ చంద్రబోస్ జన్మదిన వేడుకలు





జనగామ జిల్లా సూర్య ప్రతినిధి డిసెంబర్ 23 మేజర్ న్యూస్): స్వాతంత్ర్య సమరయోధుడు, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ వ్యవస్థాపకులు సుభాష్ చంద్రబోస్ 130వ జయంతి ఉత్సవాలు ఆ పార్టీ జనగామ జిల్లా కన్వీనర్ ఈగం శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగాయి. ముందుగా వారి విగ్రహానికి పూలమాలలు వేసి అన్నదాన కార్యక్రమాలు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుభాష్ చంద్రబోస్ మన దేశానికి ఎంతో సేవ చేశారు చివరకు తన ప్రాణాలను సైతం దేశం కోసం అర్పించారు. దేశంలో ప్రజాస్వామ్యం సమర్థవంతంగా నిలుపుటకు ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ స్థాపించారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ పట్టణ కన్వీనర్ బొమ్మిశెట్టి యాకయ్య, అఖిలపక్ష నాయకులు మాజీ మున్సిపల్ చైర్మన్ వేమల్ల సత్యనారాయణ రెడ్డి, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ వెన్నం సత్య నిరంజన్ రెడ్డి, చింతకింది మల్లేష్, ఉడుత రవి యాదవ్, బిజ్జాల నవీన్ కుమార్, పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు పిట్టల సతీష్, బింగి వీరేందర్, కొయ్యడ శ్రీనివాస్, సిస శ్రీధర్ అనంతుల ఆంజనేయులు,రాజు, షకీల్, శివరాత్రి రవికుమార్, ఆకునూరు వెంకన్న, మురళీధ, కొండా శ్రీనివాస్, ఏల సురేష్, చందుపట్ల రవీందర్ రెడ్డి, బోగ దయాకర్ మరియు ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేతాజీ జయంతి వేడుకలు



నల్లబెల్లి జనవరి 23 సూర్య మేజర్ న్యూస్. నల్లబెల్లి మండల కేంద్రంలో భరతమాత వీర పుత్రుడు సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా నల్లబెల్లి గ్రామపంచాయతీ ఆవరణలో మాజీ సర్పంచ్ కొత్తపెల్లి కోటిలింగా సారధ్యంలో సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా ఆయన ఫోటోకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఆయన చేసిన త్యాగాలను స్మరిస్తూ కొత్తపెల్లి కోటిలింగాచారి వివరించారు ఇందులో భాగంగా గ్రామ కార్యదర్శి ధర్మేందర్ టఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆకుల సాంబారావు మాజీ ఎంపీటీసీ పోడేటి ప్రకాశం దళిత నాయకులు పరికి కోరనేల్ బట్టు సాంబయ్య కారోబార్ పులి చక్రపాణి ఎండి పాషా పాల్గొన్నారు

## సీఎం సలహాదారి వేము నరేందర్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యేలు, జర్నలిస్టులు



గార్ల, 23 జనవరి సూర్య (మేజర్ న్యూస్) తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రధాన ప్రభుత్వ సలహాదారులు వేము నరేందర్ రెడ్డి ని రాష్ట్ర రాజదాని హైదరాబాద్- గచ్చిబౌలి లోని ఆయన నివాసంలో శు క్రవారం ఉదయం మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు భూక్య ఉమ మురళి నాయక్, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, గార్ల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, సొసైటీ మాజీ చైర్మన్ వడ్లమూడి దుర్గా ప్రసాద్, గార్ల, బయ్యారం ప్రముఖ కాంట్రాక్టర్ ప్రభాకర్ రెడ్డి, దళిత వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కటుకూరి ప్రసాద్, సీనియర్ జర్నలిస్ట్ సిరిపంగి నాగేశ్వరరావు తదితరులు స్వయంగా మర్యాద పూర్వకంగా కలిశారు.

## బీజేపీ పార్టీలో చేరిన నామాలపాడు వార్డు సభ్యులు చీమల కృష్ణ



బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,జనవరి 23. భారత ప్రధాని నరేంద్ర మోడీ పాలనకు ఆకర్షితులై నామాలపాడు వార్డు సభ్యులు బీజేపిలో చేరారు. బయ్యారం మండలం నామాలపాడు గ్రామపంచాయతి కాంగ్రెస్ పార్టీకి చెందిన 5వ వార్డు సభ్యులు చీమల కృష్ణ శుక్రవారం బీజేపీ మండల కార్యదర్శులు తుమ్మల శ్రీనివాస్,ఊకె రామ్మూర్తి ఆధ్వర్యంలో బీజేపీ పార్టీలో చేరారు. వీరికి ఊకె రామ్మూర్తి పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల గెలుపుకోసం కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో అడపు జై,దాసరి క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కంబాలపల్లి సబ్ స్టేషన్ పరిధిలో నేడు విద్యుత్ అంతరాయం



బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,జనవరి 23. కంబాలపల్లి సబ్ స్టేషన్ లో కొత్తగా 8ఎంవీఏ పవర్ ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చెయ్యడం కారణంగా శనివారం ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు కంబాలపల్లి సబ్ స్టేషన్ పరిధిలో గల గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ సుమన్ ఒక ప్రకటనలో పెర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యుత్ వినియోగదారులు సహకరించాలని వారు కోరారు.

## ఎమ్మెల్యే కడియం శ్రీహరిని కలిసి ఆశీస్సులు తీసుకున్న మార్కెట్ వైస్ చైర్మన్ కుమార్తె



లింగాలఘణపురం జనవరి 23 మేజర్ న్యూస్ (సూర్య) : తెలంగాణ మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి ని వారి నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జనగామ మార్కెట్ వైస్ చైర్మన్ కొల్లూరి శివ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. శివ కుమార్ కుమార్తె త్వరలో జరగనున్న జేఈఈ (జెఈఈ) మెయిన్స్ పరీక్షకు హాజరవుతున్న నేపథ్యంలో, తండ్రితో కలిసి ఎమ్మెల్యే ని కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా కడియం శ్రీహరి ఆ విద్యార్థినిని అభినందిస్తూ, పరీక్షలో ఏకాగ్రతతో రాసి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. విద్యా రంగంపై ప్రత్యేక అవగాహన ఉన్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి విద్యార్థికి పలు సూచనలు చేస్తూ, ఉన్నత చదువుల్లో రాణించి నియోజకవర్గానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆశీర్వదించారు. ఎమ్మెల్యే ని కలిసిన వారిలో కొల్లూరి శివ కుమార్ కుటుంబ సభ్యులు మరియు ఇతర ముఖ్య నాయకులు ఉన్నారు.

# ఫిబ్రవరి 12 న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

## - సుంచు విజేందర్ సిఐటియు జిల్లా కార్యదర్శి



బచ్చన్నపేట జనవరి 23 మేజర్ న్యూస్ (సూర్య) కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ,లేబర్ కోడ్ ల రద్దు కోరుతూ ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాపిత సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి సుంచు విజేందర్ కార్మికులకు పిలుపునిచ్చారు. గురువారం రోజున మధ్యాహ్న భోజన కార్మికుల జనరల్ బాడీ సమావేశం ఆదిలక్ష్మి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి సుంచు విజేందర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన నుండి బిజెపి ప్రభుత్వం కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తూ కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చారని ఈ లేబర్ కోడ్ ల ద్వారా కార్మికుల 8 గంటల పనిని 12 గంటలకు పొడిగించి కార్మికులపై పని భారం పెంచుతున్నారని విమర్శించారు. మధ్యాహ్న భోజన కార్మికులకు గుర్తింపు కార్డులు జీవో నెంబర్ 8 ప్రకారం వేతనాలు ఏరియాస్ తో సహా చెల్లించాలని అల్పాహారం బిల్లులు నెలల తరబడి పెండింగ్లో ఉన్న వాటిని వెంటనే విడుదల చేయాలని గుడ్డుకు అదనంగా బడ్జెట్ కేటాయించి నిధులు ఇవ్వాలని ప్రమాద బీమా పిఎఫ్ ఈఎస? సౌకర్యం కల్పించాలని మధ్యాహ్న భోజన కార్మికులకు ఇలాంటి షరతులు లేకుండా బ్యాంకు ద్వారా రుణాలు అందివాలని వంట సెట్లు వంట పాత్రలు యూనిఫార్మ్స్ సామాజిక భద్రత కోసం ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సమ్మెలో జనగామ జిల్లాలో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మధ్యాహ్న7 భోజనం యూనియన్ జిల్లా నాయకురాలు ఎండి జేబున్నిసా కొలుగురి లలిత, పొడిసెటి పద్మ,బండి ఈర లక్ష్మీ, గంగపురం అనంత నవనిత, తదితరులు పాల్గొన్నారు.

# భారత్ వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు



హసన్ పర్తి, జనవరి 23, మేజర్ న్యూస్ (సూర్య). భారత్ వికాస్ పరిషత్ ఓరుగల్లు శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం హనుమకొండ కెఎలన్ రెడ్డి కాలనీ డఫోడైల్స్ హైస్కూల్లో సుభాష్ చంద్రబోస్ జయంతిని ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో పలువురు వక్తలు నేతాజీ సుభాష్ చంద్రబోస్ స్వాతంత్ర ఉద్యమంలో బ్రిటిష్ సైనికులకు వ్యతిరేకంగా జరిపిన పోరాటాన్ని గుర్తు చేశారు. ఆజాద్ హింద్ ఫౌజ్ ద్వారా భారత మాత దాస్య శృంకలాలను చేదించడానికి తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప దేశభక్తుడు సుభాష్ చంద్రబోస్ అని పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో భారత్ వికాస్ పరిషత్ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ డి.సుధీర్ కుమార్, కే. సత్యనారాయణ, డఫ్ డయల్స్ హైస్కూల్ కరస్పాండెంట్ విసి రామారావు, చంచల్ అగర్వాల్, వివేకానంద ప్రసాద్, డాక్టర్ స్నిగ్ధ, ప్రొఫెసర్ రామన్న, పింగళి ప్రవీణ్ కుమార్ , కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బిషప్ తుమ్మబాల హైస్కూల్లో వసంత పంచమి వేడుకలు



బచ్చన్నపేట జనవరి 23 మేజర్ న్యూస్ (సూర్య) బచ్చన్నపేట మండలం మొండి కుంట స్టేజ్ వద్దగల బిషప్ తుమ్మ బాల హైస్కూల్లో వసంత పంచమి పురస్కరించుకొని శ్రీ సరస్వతి మాత పూజా ,చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించడం జరిగినది. చిన్నారులకు ఫ్రీ అడ్మిషన్ తీసుకోవడం జరిగింది ఈ అవకాశం జనవరి 31/2026 వరకు తల్లిదండ్రులు ఉపయోగించుకో గలరని పాఠశాల హెచ?ం పై బాల రెడ్డి పేర్కొన్నారు. అలాగే శ్రీ పంచమి విశిష్టత గురించి చిన్నారులకు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు మరియు తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# రైతు శ్రేయస్సే కాంగ్రెస్ లక్ష్యం

## - సొసైటీ గోదాంల కొరకు స్థల పరిశీలన
## - పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి





ఆత్మకూరు జనవరి 23, మేజర్ న్యూస్ (సూర్య): శుక్రవారం ఆత్మకూరు మండలం పెద్దాపురం గ్రామంలో పిఎసిఎస్ పెద్దాపురం సొసైటీ గోదాంల కొరకు అధికారులతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....సొసైటీ గోదాంల నిర్మాణానికి అవసరమైన అన్ని అనుమతులు త్వరితగతిన పూర్తి చేసి గోదాంల నిర్మాణ పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.అలాగే ఆత్మకూరు మండల కేంద్రంలో నిర్మిస్తున్న సోలార్ ప్లాంట్ కు సంబంధించిన భూములను అధికారులతో కలిసి పరిశీలించారు. పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి వెంట తహసిల్దారు ఎన్. జగన్ మోహన్ రెడ్డి, సీఐ ఆర్. సంతోష్, ఎస్సై లు పి. తిరుపతి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కమలాపురం రమేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ బీరం సునంద సుధాకర్ రెడ్డి, పెద్దాపురం సర్పంచ్ ఎలుకటి రవి ,ఆత్మకూరు సర్పంచ్ పర్వతగిరి మహేశ్వరి -రాజు ,మాజీ జెడ్పిటిసిలు కక్కెర్ల రాధికా రాజు ,అంబటి రాజస్వామి ,సమన్వయ సభ్యులు ఎనకతల రవీందర్ , కౌడగాలి ప్రసాద్, కొమ్ముల భద్రయ్య, రాజయ్య ,కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పరికిరాల వాసు, మండల ప్రచార కార్యదర్శి అల్వాల రవి ,పిఎసిఎస్ మాజీ చైర్మన్ ఏరుకొండ రవీందర్, మాజీ సర్పంచులు కంచ రవికుమార్, పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు

# దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

## - జిల్లా ఉపాధ్యక్షులు కుమ్మరి కుంట్ల నాగన్న



మహబూబాబాద్ సూర్య ప్రతినిధి జనవరి 23మేజర్ న్యూస్): ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు కుమ్మరి కుంట్ల నాగన్న అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ కార్యాలయంలో తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ( సిఐటియు) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మహబూబాబాద్ మండల, మున్సిపాలిటీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ మండల కార్యదర్శి పుచ్చకాయల ఎల్లయ్య ఆధ్వర్యంలో మున్సిపాలిటీ కార్యాలయంలో కమిషనర్ సమ్మె నోటీస్ అందజేశారు. ఈ సందర్భంగా నాగన్న మాట్లాడుతూ కేంద్రాల్లోని బిజెపి మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 29 కార్మిక చట్టాల స్థానంలో కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను అమలు చేస్తూ 2025 నవంబర్ 21న ఇచ్చిన నోటిఫికేషన్లు రద్దు చేయాలని, రైతులకు నష్టం చేకూర్చే విద్యుత్ సవరణ చట్టం 2025ను రద్దు చేయాలని, పేదలకు పని గ్యారంటీ కల్పిస్తున్న ఎంజీఎనరజీఏ చట్టాన్ని కొనసాగించాలని అన్నారు. మున్సిపాలిటీ కార్మికులకు వేతనం నెలకు రూ,26 వేల ఇవ్వాలని, తదితర డిమాండ్ల పరిష్కారం కై జాతీయ కార్మిక సంఘాల ఫెడరేషన్ ఇచ్చిన పిలుపు పై 2026 ఫిబ్రవరి 12న జరిగే ఒక్కరోజు దేశవ్యాప్త సమ్మెలో రైతులు, కార్మికులు, ప్రజలు, మేధావులు అందరు పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా కార్యదర్శి కాంపల్లి శ్రీనివాస్, శ్రీకాంత్, వీరన్న, అర్చన,వెంకన్న, వీరన్న, శ్రీను,అల్లు స్వరూప ,సైదులు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వికసిత్ జీ రామ్ జీ చట్టాన్ని రద్దు చేయాలి

## – ఏ ఐ కే ఎం ఎస్ డిమాండ్




గార్ల, 23 జనవరి సూర్య (మేజర్ న్యూస్) కేంద్ర ప్రభుత్వం వికసిత్ జీ రామ్ జీ, విత్తన, విద్యుత్ సవరణ అనే చట్టాలను ప్రవేశ పెట్టాలనే ఆలోచనకు స్వస్తి చెప్పాల్సిందేనని ఏ ఐ కే ఎం ఎస్ రాష్ట్ర నాయకులు, జిల్లా కార్యదర్శి జడ సత్యనారాయణ, గుగులోత్ సక్రు డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా శుక్రవారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఎదుట ధర్నా జరిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మోడీ ప్రభుత్వం గతంలో ఉన్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసి కూలీల పొట్టకొట్టాలని పథకం పేరు మార్చాడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. అనంతరం పలు డిమాడ్లతో కూడిన వినతి పత్రాన్ని ఎం పీ డీ ఓ మంగమ్మకు అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

# తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



గూడూరు జనవరి 23 మేజర్ న్యూస్ (సూర్య):తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం టి జి ఓ మహబూబాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో గెజిటెడ్ సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు మహమ్మద్ రఫీ అధ్యక్షతన మహబూబాబాద్ లోని డి పి ఆర్ ఓ ఐ డి ఓ సి కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో శుక్రవారం ఉదయం 10:30 గంటలకు తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం క్యాలెండర్ ను ఆవిష్కరించారు ఈ సమావేశానికి టి జి ఓ జిల్లా సంఘ బాధ్యులు, ఫోరమ్ కార్యవర్గ సభ్యులు, సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై, సంఘ బలోపేతం, ఉద్యోగుల సంక్షేమం, ఉద్యోగులు ఎదుర్కొంటున్న పెండింగ్ సమస్యలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా, ఈ నెల 31-01-2026 న నిర్వహించనున్న రాష్ట్రస్థాయి కార్యవర్గ సమావేశం దృష్ట్యా, మహబూబాబాద్ జిల్లా సంఘం తరపున ప్రభుత్వాన్ని కోరుతూ 1-7-2023 నుండి పి ఆర్ సి ఫిట్‌మెంట్‌ను 50%గా వెంటనే ప్రకటించాలని 5 పెండింగ్ డీఏ ( డి ఎ)లను తక్షణమే విడుదల చేయాలని ఎండింగ్ బిల్లుల చెల్లింపులు వెంటనే చేయాలని హెల్త్ కార్డుల ద్వారా క్యాష్‌లెస్ వైద్య సదుపాయం కల్పించాలని. పెన్షనరీ బెనిఫిట్స్ ను ఆలస్యం లేకుండా విడుదల చేయాలని జిల్లా కేంద్రాల్లో హెచర పెంచాలనిజిల్లా అసోసియేషన్‌కు శాశ్వత స్థలాన్ని కేటాయించాలని జిల్లాలోని అధికారులు వినియోగిస్తున్న అద్దె వాహనాలకు సంబంధించిన పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని ఉద్యోగులు ఎదుర్కొంటున్న న్యాయసమ్మత సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా, తక్షణమే పరిష్కరించాలని ఈ సమావేశం గట్టిగా కోరింది. డిమాండ్లు పరిష్కారం కాకపోతే, భవిష్యత్ కార్యాచరణను రూపొందించనున్నట్లు సమావేశంలో స్పష్టం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ శ్రీ అద్వైత్ కుమార్ సింగ్, ఐఏఎస్ ఆధ్వర్యంలో తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం, మహబూబాబాద్ జిల్లా రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్ 2026 ను ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గమాట్లాడుతూ, జిల్లా లోని అధికారులు అన్ని విభాగాలలో శక్తివంచన లేకుండా పని చేసి, జిల్లాను అగ్రస్థానంలో నిలపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మహ్మద్ రఫీ, కార్యదర్శి కొప్పు ప్రసాద్, సహాధ్యక్షులు శ్రీనివాస్ వేల్పుల, కోశాధికారి రాజశేఖర్, పబ్లిసిటీ సెక్రటరీ రాజేంద్రప్రసాద్, జీఎం ఇండస్ట్రీస్ శ్రీమన్నారాయణ, జిల్లా ట్రెజరీ అధికారి సత్యనారాయణ, జిల్లా పంచాయతీ అధికారి హరి ప్రసాద్, ఫిషరీస్ శాఖ అధికారి వీరన్న, జిల్లా పశు వైద్య అధికారి కిరణ్ కుమార్ , సంయుక్త కార్యదర్శి నరేశ్, సోమ్లు, వెంకట్ రెడ్డి, ప్రియదర్శిని, తిరుపతి రెడ్డి, ఏవో అబ్దుల్ మాలిక్ పాల్గొన్నారు.

# కుందారంలో ముమ్మరంగా పారిశుధ్య పనులు

## - సర్పంచ్ కూకట్ల రాజు



లింగాలఘణపురం జనవరి 23 మేజర్ న్యూస్ (సూర్య) : గ్రామస్తుల ఆరోగ్యం మరియు గ్రామ పరిశుభ్రతే ధ్యేయంగా కుందారం గ్రామంలో ఈరోజు పారిశుధ్య పనులను ముమ్మరంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ కూకట్ల రాజు స్వయంగా ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. గ్రామంలోని వీధుల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించి, మురుగు కాలువలను శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, వర్షాకాలం మరియు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉండాలంటే గ్రామ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రవి, వార్డు సభ్యులు బైరు శ్రీకాంత్, సజ్జన ఉదయ్, రంజిత్, సీనియర్ నాయకులు వంగ నాగరాజు, అస్లాం పాషా తదితరులు పాల్గొన్నారు. తమ గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు అందరూ సహకరించాలని ఈ సందర్భంగా వారు కోరారు.

# విద్యార్థుల జీవితానికి ఇంటర్మీడియట్ తొలి మెట్టు

## - జనగామ జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారి కల్లూరు జితేందర్ రెడ్డి



దేవరుప్పుల జనవరి 23 మేజర్ న్యూస్ (సూర్య): దేవరుప్పుల మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం ఏర్పాటు చేసిన తల్లిదండ్రుల అధ్యాపకుల సమావేశానికి కళాశాల ప్రిన్సిపాల్ జనగామ జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారి కల్లూరు జితేందర్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సమావేశంకు విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులు విచ్చేసి ఈ సమావేశంలో వారి వారి అభిప్రాయాలను వ్యక్తపరిచారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారి కల్లూరి జితేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం విద్యార్థుల్లో శక్తి, సామర్థ్యాలను పెంపొందించుటకు ప్రభుత్వం నూతన వరవడిని అవలంబిస్తుందని, తమ పిల్లలు ప్రతిరోజు కళాశాలకు వచ్చే విధంగా చూసుకునే బాధ్యత తల్లిదండ్రులదని, ఆ విద్యార్థులను పరీక్షల్లో ఉత్తీర్ణులు అయ్యేటట్లు చూసే బాధ్యత మాదని, విద్యార్థుల యొక్క జీవితానికి ఇంటర్ తొలి మెట్టు, విద్యార్థి దశలో బాగా కష్టపడి చదువుకున్నట్లయితే రేపటి భవిష్యత్తు మంచిగా ఉంటుందని, కళాశాలకు తమ పిల్లలు రోజు వస్తున్నారా లేదా తెలుసుకునే బాధ్యత తల్లిదండ్రులదని, తల్లిదండ్రులు జన్మనిస్తే గురువు పునర్జన్మణి ఇస్తారని, కళాశాల మొదటి బ్యాచ్ విద్యార్థి అన్నపు యాకన్న ఈ కళాశాలలో ఇంటర్ విద్యను పూర్తిచేసుకుని తరువాత డిగ్రీ, పీజీ, పీహెచ్డీ, పూర్తి చేసి ఇటీవల విడుదల చేసిన గ్రూప్ త్రీ ఫలితాలలో ఉద్యోగం సాధించారని, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివి అదే కళాశాల ఇంటర్ కమిషనరేట్లో, ఉద్యోగం చేయడము చాలా గర్వకారణం, పరీక్షల సమయంలో విద్యార్థులు బాగా చదివేటట్లు చూసే బాధ్యత తల్లిదండ్రులదని, ముఖ్యంగా అందరి ముఖ్యమైన శత్రువు సెల్ఫోన్, ఈ సెల్ఫోన్ కు దూరంగా ఉండి పరీక్షలు బాగా రాసి ఉత్తీర్ణులు అవుతారని ఆశిస్తున్నాను అని అన్నారు. కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ కొలిపాక భాస్కర్ మాట్లాడుతూ తల్లిదండ్రులు ఎంతో కష్టపడి మిమ్ములను కళాశాలకు పంపిస్తుంటే మీరు కళాశాలకు రాకుండా రోడ్లపై విచ్చలవిడిగా తిరుగుతూ తమ భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని, తల్లిదండ్రులు తమ పిల్లలు బాగా చదువుకొని ఉద్యోగంలో స్థిరపడాలని, మాలాగా కష్టపడకూడదు అనే ఆలోచనతో పంపిస్తున్నారని, వారి ఆశలను ఆవిరి అయ్యేటట్లు విద్యార్థులు చేస్తున్నారని అన్నారు. సమావేశం అనంతరం పూర్వ విద్యార్థి యాకన్నా ను అధ్యాపక బృందం ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో కళాశాల అధ్యాపక బృందం సిబ్బంది పాల్గొన్నారు.

# బాల్యంలోనే వ్యక్తిత్వ వికాసానికి బాటలు వేయాలి

## - జీఎమ్ పాఠశాలలో వసంత పంచమి సామూహిక అక్షరాభ్యాసంలో విశ్వహిందూ పరిషత్ సందేశం..





జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి జనవరి 23 మేజర్ న్యూస్):- జనగామ పట్టణంలో శుక్రవారం వసంత పంచమి సందర్భంగా జిల్లా కేంద్రంలోని గౌతమ్ మోడల్ స్కూల్ లో ఘనంగా ఏర్పాటు చేసిన సరస్వతీ పూజ, సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ సభ్యులు పాల్గొని బాల్యంలోనే వ్యక్తిత్వ వికాసానికి బాటలు వేయాలని సందేశాన్నిచ్చారు. పాఠశాల డైరెక్టర్ మోతే సురేందర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు ఎనగందుల బిక్షపతి, కార్యదర్శి మోహనకృష్ణ భార్గవ, పట్టణ అధ్యక్షులు అంబటి బాలరాజు, సహ కార్యదర్శి చిలువేరు హర్షవర్ధన్ అతిథులుగా పాల్గని విద్యార్థులతో అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు బిక్షపతి మాట్లాడుతూ సరస్వతీ మాత కృపతో విద్యార్థుల భవిష్యత్తు బంగారు బాటలో సాగాలని కాంక్షించారు, సమాజంలో చైతన్యం, విద్యార్థుల్లో మానసిక వికాసం కోసం నూతన ఒరవడిలో విద్యను అందిస్తున్న పాఠశాల యాజమాన్యానికి అభినందనలు తెలిపారు. ముఖ్యవక్తగా మోహనకృష్ణ మాట్లాడుతూ అక్షరానికి ఆది దేవత, ప్రణవ స్వరూపిణి, విద్యను జ్ఞానాన్ని ప్రసాదించే వాగ్దేవీ, కరుణామృత పరాశక్తి, సరస్వతీ మాత అనుగ్రహం విద్యార్థులకు ఎల్లవేళలా కలగాలని ఆశీర్వదించారు.

# రాజకీయాలను పక్కదారి పట్టిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

## - ఇచ్చిన హామీలను నెరవేర్చక కాలయాపన

## - బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు కొమ్ముల శివ



శాయంపేట, జనవరి 23, మేజర్ న్యూస్ సూర్య : తెలంగాణ రాష్ట్రంలో పరిపాలన కొనసాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయాలను పక్కదారి పట్టిస్తుందని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా రాష్ట్ర ప్రజలను మభ్యపెడుతూ కాలయాపన చేస్తుందని బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు కొమ్ముల శివ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడుతూ విచారణల పేరుతో బీఆర్ఎస్ నాయకులను ఇబ్బందులకు గురి చేస్తూ రాక్షస ఆనందం పొందుతున్నారని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు గడుస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజకీయాలను పక్కదారి పట్టిస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా పరిపాలన సాగిస్తున్నారని, ప్రజలకు ఇచ్చిన హామీల గురించి విచారణల పేరుతో మాజీమంత్రి హరీష్ రావును బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కే తారక రామారావును ఇబ్బందులకు గురి చేస్తూ రాక్షసానందం పొందుతున్నారని అన్నారు. ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం చెందిందని తెలిపారు. రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్ర ప్రజల చేతిలో కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర?స్ యూత్ మండల అధ్యక్షుడు మారేపల్లి మోహన్, మైలారం గ్రామం మాజీ సర్పంచ్ అరికిల్ల ప్రసాద్, నాయకులు ధైనంపల్లి కరన్ బాబు, కోతాటి రమేష్, యూత్ జిల్లా నాయకులు పెంబర్తి వినయ్, తదితరులు పాల్గొన్నారు.

# 25న జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలి

## – ఐద్వా పిలుపు



గార్ల, 23 జనవరి సూర్య (మేజర్ న్యూస్) ఈ నెల 25న, హైదరాబాద్ లో జరగబోయే ఐద్వా ఆదర్యంలో తల పెట్టిన 14వ, జాతీయ స్థాయి బహిరంగ సభను విజయవంతం చేయాలని ఐద్వా జిల్లా నాయకురాలు అలవాల సత్యవతి, కార్యదర్శి మల్లెల నాగమణి పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక మగపతిరావు భవన్ ఆవరణలో గోడ పత్రికలను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు.. మారుమూల ప్రాంతాల నుంచి సైతం పెద్ద ఎత్తున్న తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకులు మౌనిక, రమ, సుజాత, నాగమణి, కమలమ్మ, లక్ష్మి, పద్మ పాలుగోన్నారు.ద

# అంగన్వాడీలో సామూహిక అక్షరాభ్యాసం



దేవరుప్పుల జనవరి 23 మేజర్ న్యూస్ (సూర్య): వసంత పంచమి పర్వదినం సందర్భంగా ఐసిడిఎస్ ఆధ్వర్యంలో దేవరుప్పుల మండల కేంద్రంలోని అంగన్వాడీ సెంటర్ లో శుక్రవారం చిన్నారులకు సాముహిక అక్షరాభ్యాస కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న దేవరుప్పుల గ్రామ సర్పంచ్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్, ఉప సర్పంచ్ నర్ర కోమలత సోమశేఖర్ లు పాల్గొని చదువుల తల్లి సరస్వతీ దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించి చిన్నారుల అక్షరాభ్యాసానికి శ్రీకారం చుట్టి వసంత పంచమి ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం సర్పంచ్ ఉప సర్పంచ్ లను అంగన్వాడి సిబ్బంది శాలువాలతో ఘనంగా సత్కరించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు ఎరుకలి అంజమ్మ ఈదునూరి సులోచన ఆయాలు చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.

# నారా లోకేష్ యోగ క్షేమాల కై ప్రత్యేక పూజలు

## – పరకాల నియోజకవర్గం బాధ్యులు కందుకూరి నరేష్



ఆత్మకూరు జనవరి 23, మేజర్ న్యూస్ (సూర్య): తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి, యువనేత, నారా లోకేష్ జన్మదినాన్ని పురస్కరించుకొని, పరకాల నియోజకవర్గం ఆత్మకూరు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించినట్లు కందుకూరి నరేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆత్మకూరు టిడిపి మండల అధ్యక్షులు మరిగిద్దె రాజేశ్వరరావు తో కలిసి, భద్రకాళి అమ్మవారి ఆలయంలో అమ్మవారికి 101 కొబ్బరికాయలు సమర్పించి, నారా లోకేష్ పేరు మీద వేద పండితులచే ప్రత్యేక అర్చనలు నిర్వహించామన్నారు. లిమినీ మేడారం అగ్రం పాడు జాతరలో మొక్కులు చెల్లించామన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు పర్లపెల్లి రవీందర్ ,పరకాల నియోజకవర్గ బాధ్యులు కందుకూరి నరేష్ తెలుగు యువత నాయకులు అందె అభిలాష్ విశ్వకర్మ హాజరై కార్యక్రమాన్ని మరింతఘనంగా నిర్వహించారు. అలాగే ఈ కార్యక్రమంలో దామెర మండల అధ్యక్షులు నల్ల రవి,గీసుకొండ మండల కార్యదర్శి సాంబశివరావు, హరిదాస్యం సురేష్,సీనియర్ నాయకులు పిట్టల శ్రీనివాస్, టీఎన్ఎస్ఎఫ్ నాయకులు రేవంత్, మహేష్, శివ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.నారా లోకేష్ ఆయురారోగ్యాలతో, మరింత ఉన్నత స్థాయికి చేరి రాష్ట్రానికి, యువతకు మరిన్ని సేవలు అందించాలని భద్రకాళి అమ్మవారిని మనస్పూర్తిగా ప్రార్థిస్తున్నామని తెలిపారు.

# అరవింద పబ్లిక్ స్కూల్లో ఘనంగా వసంత పంచమి వేడుకలు



ఖిలావరంగల్, జనవరి 23 : అక్షరానికి ఆదిదేవతైన చదువుల తల్లి సరస్వతి దేవి పుట్టినరోజు సందర్భంగా నగరంలోని 42వ డివిజన్ రంగశాయిపేటలో గల అరవింద పబ్లిక్ స్కూల్ లో శుక్రవారం వసంత పంచమి వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథిగా హాజరైన పాఠశాల కరస్పాండెంట్ పంచకం నర్సయ్య శ్రీ సరస్వతి దేవి చిత్ర పటానికి పూలమాల వేసి విద్యార్థినీ, విద్యార్థులకు చక్కటి క్రమశిక్షణతో పాటు మంచి జ్ఞానాన్ని ప్రసాదించాలని అమ్మవారిని ప్రార్థించారు. విద్యార్థులు వారి పుస్తకాలు, పెన్నులను శ్రీ సరస్వతీ దేవి వద్ద ఉంచి సరస్వతి మాత ఆశీర్వాదాలు పొందారు. అనంతరం చిన్నపిల్లలకు అక్షరాభ్యాసం చేయించడం జరిగింది. ఈ సందర్భంగా కరస్పాండెంట్ నర్సయ్య మాట్లాడుతూ వసంతం అనగా నూతనమైనది, వసంత పంచమి మాఘ మాసంలో శుక్ల పక్షం పంచమి రోజున వస్తుందని అన్నారు. వసంత పంచమి రోజున విద్య, జ్ఞానం, కళలకు అధిదేవతైన శ్రీ సరస్వతి దేవిని భక్తితో పూజిస్తారు. విద్యార్థులు పుస్తకాలు, పెన్నులు, వాయిద్యాలు దేవి ఎదుట ఉంచి జ్ఞానాన్ని, మంచి ఆలోచనలను, ప్రసాదించమని ఆశీర్వాదాలు కోరుకుంటారని తెలిపారు. వసంత పంచమి విద్యకు, సంస్కృతికి, ప్రకృతికి ప్రాధాన్యం చాటే అందమైన పండుగ, ఈ పండుగ మనకు కొత్త ఆశలు, కొత్త ఆలోచనలు, సానుకూల దృక్పథాన్ని అందిస్తుంది. ఈ రోజు నుంచి వసంత ఋతువు ప్రారంభమవుతుందని భావిస్తారు. ప్రకృతి పచ్చదనంతో కళకళలాడుతూ, పుష్పాలు వికసించి, చల్లని వాతావరణం మనసును ఆనందింపజేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాల్లు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# శామీర్ పేట గ్రామంలో అంగరంగ వైభవంగా వసంత పంచమి

## – ముఖ్యఅతిథిగా శామీర్ పేట సర్పంచ్ గనిపాక వనిత మహేందర్





జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి జనవరి 23 మేజర్ న్యూస్): జనగామ పట్టణంలో శామీర్ పేట గ్రామంలో అంగన్వాడి కేంద్రం 1 లో అంగన్వాడీ టీచర్ దాసరి ప్రేమలత గారి సెంటర్లో వసంత పంచమి సందర్భంగా గ్రామ సర్పంచ్ గనిపాక వనిత మహేందర్ ఆధ్వర్యంలో సరస్వతి కటాక్షం నిండుగా ఉండాలని చిన్నపిల్లలకు అక్షర అభ్యాస కార్యక్రమం చేయడం జరిగింది ఈ సందర్భంలో గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ చిన్న పిల్లలకు సకాలంలో అన్ని విధాలుగా వారికి అందించాల్సిన న్యూట్రియన్స్ మరియు గుడ్లు పాలు గర్భిణులకు బాలింతలు కూడా సకాలంలో అన్ని అందించాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కాంగ్రెస్ పార్టీ ఎస?స?ల్ జనగామ జిల్లా అధ్యక్షులు గణిపాకం మహేందర్ మరియు ఐసిడిఎస్ సూపర్వైజర్స్ స్వాతి మరియు శృతి పంచాయతీ సెక్రటరీ స్వప్న అంగన్వాడీ ఆయా వంగర సుశీల మరియు తల్లులు తదితరులు పాల్గొన్నారు

# ఓటు హక్కు చాలా విలువైంది

## – తహసిల్దార్ మహిపాల్ రెడ్డి



తరిగొప్పుల జనవరి 23 మేజర్ న్యూస్ సూర్య. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు చాలా విలువైందని తరిగొప్పుల తహసిల్దార్ మైహి పాల్ రెడ్డిఅన్నారు మండల కేంద్రంలోని చౌరస్తాలో శుక్రవారం రోజున జాతీయ ఓటర్ల దినోత్సవాన్నీ 2026 పురస్కరించుకొని మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద . రెవెన్యూ కార్యాలయ సిబ్బంది, తో పాటు మండల ప్రజలు నిర్భయంగా కుల మత వర్గాలకు అతీతంగా ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా ఎన్నికల్లో ఓటు వేస్తామని అందరితో కలిసి ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ. భారత ఎన్నికల సంఘం ఆవిర్భవించిన రోజున పురస్కరించుకొని ప్రతి ఏటా ఓటర్ల దినోత్సవం అని నిర్వహిస్తున్నట్లు ఆయన అన్నారు. 2026 సంవత్సరానికి గాను ఓటు కంటే నిన్న ఏది లేదు నేను కచ్చితంగా ఓటు వేస్తాను అనే నినాదంతో ప్రజల్లో చైతన్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. 18 ఏళ్ల నిండిన ప్రతి యువతీ, యువకుడు ఓటరుగా నమోదు చేసుకోవాలని ఓటు విలువలను గుర్తించాలని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ రామారావు రెవెన్యూ సిబ్బందితోపాటు మండల ప్రజలు పాల్గొన్నారు.

# శ్రీ చెన్నకేశవ స్వామికి వెండి కిరీటం, వక్షస్థలం ,పాదములు బహుకరణ





ఆత్మకూరు జనవరి 23, మేజర్ న్యూస్ (సూర్య): ఆత్మకూరు మండలంలోని నీరుకుళ్ళ గ్రామ వాస్తవ్యులు క్రీ " శే " పెరుమాండ్ల కనుకయ్య– వీరమ్మ దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారుడు. నీరుకుళ్ళ గ్రామ శ్రేయోభిలాషులు పెరుమాండ్ల మదన్ మోహన్– ప్రభావతి దంపతులు, వారి కుమారుడు పెరుమాండ్ల కిషోర్ లు శ్రీ శ్రీ శ్రీదేవి భూదేవి సమేత శ్రీ చెన్నకేశవ స్వామి వారికి ఆభరణాలు చేయించినట్లు ,స్వామివారికి ధరింపజేసినట్లు ఒక ప్రకటనలో తెలిపారు.స్వామి వారికీ కిరీటం, వక్ష స్థలము, పాదములు, వెండి తో ఎంతో పవిత్రముగా భక్తి తో చేపించి స్వామివారికి ధరింపజేసి, ఆలయ కమిటీకీ,గ్రామ సర్పంచ్ కి, గ్రామ ప్రజలకు అంకితము చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తడక నీరజ–శ్రీనివాస్,శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయ కమిటీ చైర్మన్ తాటిపర్తి మోహన్ రావు , అలాగే నీరుకుళ్ళ గ్రామ మాజి ఎంపిటిసి మానగాని శంకర్, ఆలయ కమిటీ వైస్ ఛైర్మెన్, అర్షం రాజేందర్, ఆలయ కమిటీ మెంబెర్స్, అంకతి రాజ్ కుమార్, అర్షం అహల్య, లొల్లాటి రాజు,శ్రీ చెన్నకేశవ స్వామి లైట్ వెయిట్ బ్రిక్స్ కంపెనీ యజమాని సంపెల్లి నర్సింగ రావు , కొండపర్తి శ్యామ్ ప్రసాద్,తడుక రవీందర్, ఉడుత మురళి, ఓదెల భీముడు, మనగాని నాగరాజు,అర్చకులు వద్దెవరం నవ్య గోపి పాల్గొన్నారు.శ్రీ చెన్న కేశవ స్వామి వారికీ ఆభరణాలు చేపించి దేవునికి అంకితం చేసిన పెరుమాండ్ల మదన్ మోహన్ నీరుకుళ్ళ గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపి అభినందించారని తెలిపినారు .